

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 సంచిక : 192 మంగళవారం 23- 04 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 9 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







## దుబ్బాకలో చెల్లని రూపాయి.. మెదక్‌లో చెల్లుతుందా..?



**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

ఒకరు మతంతో వస్తే.. మరొకరు కులంతో పోటీకి వస్తే.. తాము చేసిన అభివృద్ధిని చూపుతూ ఎన్నికల్లో ప్రజలకు ముందుకు వస్తున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నర్సాపూర్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి ఎరుగని సీటు మెదక్ అని.. బీఆర్ఎస్ కంచుకోటలో మరోసారి గెలుపు ఖాయమన్నారు. దుబ్బాకలో చెల్లని రూపాయి.. ఇప్పుడు మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో చెల్లుతుందా? అని ప్రశ్నించారు. ఒక్కసారి గెలిపిస్తే ఎందుకు గెలిపించాం అని ప్రజలు బాధ పడ్డారన్నారు. వెంకటరామ రెడ్డి జీవితం తెరిచిన పుస్తకమని, ఆయనపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.మంచి వ్యక్తి, మానవతా వాది పేదలను కుటుంబ సభ్యులుగా చూశారన్నారు. 20ఏళ్లు సేవ చేసి ప్రజల హృదయాలు గెలిచారన్నారు. భూసేకరణ ఆయన ఇంటి కోసం చేయలేదని.. దేశంలోనే బెస్ట్ ఆర్అండ్ఆర్ కాలనీని నిర్మించారన్నారు. నిర్వాసితులకు మంచి ప్యాకేజీ ఇప్పించారన్నారు. మండుటెండల్లో గోదావరి నీటి గలగల పారాయన్నారు. లక్షల ఎకరాల్లో పంట పండిందని.. దాని వెనుక వెంకట్రామ రెడ్డి చెమట చుక్కలు ఉన్నాయన్నారు. ఈ రోజుల్లో చాలా జిల్లాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో బీఆర్ఎస్‌కి మెజార్టీ వచ్చిందన్నారు. రఘునందన్ మంచి చేస్తే ఎందుకు ఓడించారన్నారు. మొన్న ప్రభుత్వ ఉద్యోగులను ఏడిపించారన్నారు. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.వెంకట్రాంరెడ్డి నీళ్లు ఇవ్వడం తప్పు, ఆయన చేసింది తప్పు అయితే ఓడించాలని.. మంచి అయితే గెలిపించాలని కోరారు. ప్రజలు ఈ విషయం మీద చర్చ చేయాలన్నారు. డబ్బులు సంపాదించదానికి రాజకీయాల్లోకి రాలేదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయా ల్లోకి వచ్చారన్నారు. వడ్లు కొనాలి అంటే నూకలు బుక్కురి అని బీజేపీ వాళ్లు అన్నారని.. పీయూష్ గోయల్ ఏం ముఖం పెట్టుకొని తెలంగాణలో ఓటు అడిగేందుకు వచ్చావన్నారు. బీజేపీ రైతులకు చేసిన ఒక్క మేలు ఉందా..? రఘునందన్ సమాధానం చెప్పాలన్నారు. నల్ల చట్టాలు తెచ్చి 700 మంది రైతులను చంపింది బీజేపీ అని విమర్శించారు. వ్యవసాయానికి మద్దతు ధర తెస్తామని రైతులను మోసం చేసిందన్నారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామని మాట తప్పారన్నారు. తెలంగాణ ప్రజలు ఎందుకు బీజేపీకి



# బీజేపీకి..ఎదురుదెబ్బ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మొదటి దశ ఓటింగ్ తర్వాత బీజేపీ కాళ్ల కింద నుంచి నేల జారిపోయిందని తేలింది.400 దాటుతుందనే నినాదం ఇచ్చిన బీజేపీకి తొలి దశలోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఓటర్ల ధోరణి, బిజెపి పోలింగ్ బూత్‌ల వద్ద నిశ్శబ్దం బిజెపి విత్తిన ద్వేషపూరిత పంటను ప్రజలు తిరస్కరించినట్లు చూపిస్తున్నాయి. మొదటి దశ ఓటింగ్ తర్వాత, గ్రౌండ్ రిపోర్ట్‌లు బిజెపికి చాలా పేలవమైన పనితీరును సూచిస్తు న్నాయని సోర్సెస్ చెబుతున్నాయి. ఇంతలో, ప్రధాని ట్వీట్ కూడా ఈ భయాందోళనలను ధృవీకరించింది.మోడీ,షా మరియు నడ్డాల అత్యవసర సమావేశాన్ని అర్ధరాత్రి పిలిచినట్లు ఉన్నత స్థాయి వర్గాలు ధృవీకరించాయి, ఇందులో కొన్ని కొత్త 'వ్యూహం' చర్చించబడినట్లు నివేదించబడింది. మొదటి దశలో,21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు ఓటింగ్ నిర్వహించబడింది. ఇప్పటివరకు వచ్చిన అన్ని స్థానాల గ్రౌండ్ నివేదికలలో, భారతదేశం కూటమి బిజెపి కంటే చాలా ముందంజలో ఉంది. తమిళనాడు, బీహార్, మహారాష్ట్ర, రాజస్థాన్ ఉత్తరప్రదేశ్‌లో కూడా భారత కూటమి, కాంగ్రెస్ మంచి పనితీరు కనబరిచాయి. మన చుట్టూ ఏం జరుగుతున్నా అది మారుతున్న కాలానికి సంకేతం. యాక్సిస్-మైఇండియాకు చెందిన ప్రదీప్ గుప్తా తన ట్వీట్‌ను తొలగించాల్సి వచ్చింది,ఇది 13 రాష్ట్రాల్లో బీజేపీ తన మద్దతును కోల్పోతోందని స్పష్టంగా పేర్కొంది. మోడీ ఫ్యాక్టర్ లేనందున కష్టపడాల్సి వస్తుందని బీజేపీ అభ్యర్థులు బాహాటంగానే చెబుతున్నారు.

బీజేపీ కారకం లేదని మేము నిరంతరం చెబుతున్న దానిని ధృవీకరిస్తుం ది.10 ఏళ్లు అధికారంలో ఉండి, కాంగ్రెస్‌ను తిట్టడం తప్ప నరేంద్ర మోడీకి ఇంకా చెప్పాల్సిన పని లేదు, లెక్కపెట్టే పని ఏదీ చేయలేదు, పెద్దగా సాధించేదేమీ లేదు. ఇంటర్వ్యూల నుండి ఎన్నికల సమావేశాల వరకు మోడీ చాలా అలసి పోయి, నీరసంగా,శక్తిహీనంగా కనిపిస్తున్నారు-బహుశా అది వృద్ధాప్య పర్యవసానమే కావచ్చు.ఓ వృద్ధుడిని బలవంతంగా తోసేస్తున్నట్లుంది. నరేంద్ర మోడీ ర్యాలీల గురించి మాట్లాడితే, ర్యాలీలలో చప్పట్లు కొట్టడం లేదా ఇంటర్వ్యూల నుండి వచ్చే పెద్ద కథనాలేమీ లేవు. ఎన్ని ప్రయత్నాలు చేసినా, కథనాన్ని సెట్ చేయలేకపోవడంతో,

అవే క్లిచ్‌లు,పాత స్టేట్‌మెంట్‌లనే ఆశ్రయించాల్సి వస్తోంది. మరోవైపు, రాహుల్ గాంధీ ప్రజలతో నేరుగా మాట్లాడుతున్నారు, కొన్నిసార్లు కారులో, కొన్నిసార్లు రహదారిపై -శక్తి మరియు ఆశ ఉంది. తమ కోసం ఏదైనా చేసేవారు ఎవరైనా ఉన్నారంటే అది రాహుల్ గాంధీ మాత్రమేనని యువతకు 100% నమ్మకం ఉంది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పేదరికాన్ని అంతం చేయడానికి కాంగ్రెస్ యొక్క ప్రణాళికలపై ప్రజలకు విశ్వాసం ఉంది. రాజ్యాంగంతో ఆడుకోవడం వల్ల తమ జీవితాల్లో జరిగే విధ్వంసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. ప్రజలు ప్రతిదీ అర్థం చేసుకుంటారు, మౌనంగా ఉంటారు, సమయం వచ్చినప్పుడు పెద్ద మార్పులు చేస్తారు.మొదటి దశ ఓటింగ్ తర్వాత ఆ పెద్ద మార్పు యొక్క మొదటి శబ్దాలు బిగ్గరగా ప్రతిధ్వనిస్తున్నాయి. దాని స్ఫటికం స్పష్టంగా ఉంది. దక్షిణాదిలో బీజేపీ తుడిచిపెట్టుకుపోతుంది. ఉత్తరాదిలో ఇప్పుడున్న దాని కంటే సగం కంటే తక్కువకు తగ్గించబడుతుంది

## నా గొంతుని కాపాడండి..

**సిద్దిపేట, జై భీమ్ న్యూస్ :**



గెలుపే లక్ష్యంగా బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఎన్నికల ప్రచారంలోదూసుకెళు తున్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ బీజేపీకి ఓటు వేయాల్సింది ప్రజలను కోరుతున్నారు. సోమవారం దుబ్బాకలో రఘునందన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నటువంటి వ్యక్తి ఎవరు? ఆయనకు మెదక్ జిల్లాకు సంబంధ మేంటి అని ప్రశ్నించారు. కలెక్టర్‌గా ఉన్నటువంటి వ్యక్తి మాజీ సీఎం కాళ్లు మొక్కి వెంకటరామిరెడ్డి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఇప్పటి వరకు మూడు సంవత్సరాలు గడుస్తున్నా సంవత్సరానికి 100 కోట్ల చొప్పున నిధులు తీసుకురాని అసమర్థత వ్యక్తి వెంకటరామిరెడ్డి అని మండిపడ్డారు. మల్లన్న సాగర్ ముంపు బాధితుడు మల్లారెడ్డి అనే వ్యక్తి తన ఇంట్లో ఉన్న మొగురాలు, వాసాలనే తన చితిగా పేర్చుకొని చనిపోయినప్పుడు చలించని వ్యక్తి అప్పట్లో కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అని అన్నారు. 30 మంది కలెక్టర్లలో ఈయనా ఒక కలెక్టర్ అని... కానీ జిల్లాకు ఊరగబెట్టిందేమీ లేదని వ్యాఖ్యలు చేశారు. డిపాజిట్ రానటువంటి వ్యక్తి కొబ్బరికాయలు,

## తాగునీటి సరఫరాను నిశితంగా పర్యవేక్షించాలి

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

నెల రోజుల పాటు రాష్ట్రంలో తాగు నీటి సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయాలు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మున్సిపల్, నీటిపారుదల, పంచాయతీ రాజ్‌శాఖల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించి.. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు. సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.నగరంలో నీటి పరిస్థితిని ప్రస్తావిస్తూ సంబంధిత సీజీఎం ముందస్తు అనుమతితో మాత్రమే నిర్వహణ పనులు చేపట్టాలని.. ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. సీజీఎంలు ప్రతిరోజూ తమ పరిధిలోని మేనేజర్‌లతో టెలి కాన్ఫరెన్స్



నిర్వహించి నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికా రులు కూడా నిరంతరం పర్యవేక్షించాలన్నారు.నాగార్జున సాగర్ నుంచి నీటి పంపింగ్ ఇప్పటికే ప్రారంభమైందని.. మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి లోటు ఉండదని అధికారులు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించే వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను హెచ్చరించారు. సీడీఎంఏ దివ్య మాట్లాడుతూ.. మంచినీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నామని, లీకేజీలు ఏవైనా ఉంటే వెంటనే సరిచేస్తున్నామన్నారు. ప్రతి మున్సిపాలిటీలో హెల్ప్ లైన్‌ని ఏర్పాటు చేశామని, నీటి సరఫరాలో చిన్న అంతరాయం ఏర్పడినా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

## హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ..



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కుల, మతాలకు అతీతంగా కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. అలాగే హిందూ పార్టీ అని చెప్పుకునే బీజేపీ అగరబత్తీలపై కూడా జీఎస్టీ విధించిందని విమర్శించారు. ఇది ఆ పార్టీకి హిందులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జీఎస్టీ తెచ్చి రూ. 54లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. మోదీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. అలాంటి పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.

# హనుమంతుడు హిందూ ధర్మానికి ప్రతీక

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



అంజనీసుతుడు, రామదాసుడు అయిన హనుమంతుడు హిందూ ధర్మానికి ప్రతీక అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. హనుమాన్ జయంతి (ఏప్రిల్ 23)ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. హనుమంతుని పేరును తలుచుకోగానే ఆధ్యాత్మిక భావన అంతరంగంలో నిండుకుంటుందని అన్నారు. హనుమంతుని ఆరాధన గొప్ప క్రమశిక్షణను, జీవనశైలిని అలవర్చుతుందని అన్నారు. పరాక్రమానికి, ఆరోగ్యానికి, కార్యదక్షతకు, ధైర్యసాహసాలకు మారుపేరైన ఆంజనేయుడు యువతకు గొప్ప స్ఫూర్తి అని మంత్రి పేర్కొన్నారు. హనమంతుని ప్రేరణతో ప్రతి ఒక్కరు తమలో నిద్రాణంగా ఉన్న శక్తులను కూడదీసుకొని లక్ష్యం దిశగా లంఘించాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.

# లారీ క్రిందికి దూసుకెళ్లిన కారు..



**సూర్యాపేట జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యా పేట జిల్లా మునగాల (మం) ముకుందపురం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగివున్న లారీ వెనుక భాగం క్రిందికి కారు దూసు కెల్లడంతో ఈ సంఘటనలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన పై ఇంకా వివరా లు తెలియాల్సి ఉంది.

# ఖర్గేతో తుమ్మల భేటీ

మొదటిపేజీ తరువాయి

సమీపించాయి. ఈ నేపథ్యంలో వీరి అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్లితే మంచిదనే అభిప్రాయానికి పార్టీ అధిష్ఠానం వచ్చినట్లు తెలుస్తుంది. అందులోభాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రంగంలోకి దిగి అభ్యర్థి ఎవరనే విషయంపై ఓ స్పష్టత ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సమాచారం.

# దుబ్బాకలో చెల్లని రూపాయి.. మెదక్‌లో చెల్లుతుందా..?

మొదటిపేజీ తరువాయి

ఓటెయ్యాలని ప్రశ్నించారు.బీసీలకు మంత్రిత్వశాఖ పెట్టమంటే అన్యాయం చేశారన్నారు. వర్గీకరణ చేస్తున్నా మని దళితులను మోసం చేశారన్నారు. పార్లమెంట్ ఎందు కు బిల్లు పెట్టలేదన్నారు. మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలే దని.. ఉమ్మడి జిల్లాకు కేసీఆర్ మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చారన్నారు. 157 ఇస్తే తెలంగాణకు ఒక్కటి ఇవ్వలేద న్నారు. తెలంగాణపై బీజేపీకి సవతి తల్లి ప్రేమ అని.. మొదటి దశలో తెలంగాణకు ఎందుకు బుల్లెట్ ట్రైన్ ఇవ్వ లేదన్నారు నిలదీశారు. ఏం చెప్పి ఇక్కడ ఓటు అడుగుతారు బీజేపీ వాళ్లు సమాధానం చెప్పాలన్నారు. రూ.13 లక్షల కోట్లు బడా కంపెనీలకు మాఫీ చేశారని.. రైతులకు మాత్రం రూపాయి మాఫీ చేయలేదన్నారు. ఎన్ని గోబెల్స్ ప్రచారం చేసిన మెదక్ ఎంపీగా వెంకటరామరెడ్డి గెలుపు ఖాయమ న్నారు. బీజేపీ వాళ్లు ఓటమి భయంతో ఫేక్ వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని.. ప్రజలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# నా గొంతుని కాపాడండి..

మొదటిపేజీ తరువాయి

కత్తర్లు పట్టుకొని వచ్చి తిరుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు ఎక్కడికి పోయారని.. వాళ్ళ నోర్లు ఎందుకు తెరుస్తలేరని ప్రశ్నించారు. రఘునందన్ రావు శిలాఫలకాలకు కొబ్బరికాయలు కొడుతున్నానంటే 50 మంది బీఆర్ఎస్ నాయకులు వచ్చేవారని.. మరి ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని నిలదీశారు. డిపాజిట్ రాని వ్యక్తి పథకాలు ప్రకటించుకుంటూపోతున్నారని విమర్శించారు. ఈరోజు దుబ్బాక క్యాంపు కార్యాలయంలో 5 నెలల నుంచి అందుబాటులో లేని వ్యక్తి కొత్త ప్రభాకర్ రెడ్డి అని అన్నారు.ఒక క్లర్క్‌ను కూడా క్యాంపు కార్యాలయంలో అందుబాటులో పెట్టలేదన్నారు. ఇప్పటి వరకు దుబ్బాక కార్యాలయంలోకి దుబ్బాక ఎమ్మెల్యే అడుగు పెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు రఘునందన్ రావు ఎప్పటికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తప్పుడు వ్యక్తులైన బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. హెూంగార్డులకు, అంగన్వాడీలకు ఆఖరికి జర్నలిస్టులకు డబల్ బెడ్రూంలు ఇళ్ల స్థలాలు కేటాయిస్తలేదని ప్రశ్నించిన గొంతుక రఘునందన్ రావు ది అని చెప్పుకొచ్చారు. "ఈ నా గొంతుని కాపాడండి వాళ్ళు ఇచ్చే డబ్బులకు ఈరోజు మోసపోయి మీరు ఆగం కావొద్దు" అంటూ రఘునందన్ రావు ప్రజలను కోరారు.

# 'ఈసీ' సైలెన్స్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాకా ఎన్నికల సంఘానికి సర్వాధికారాలు ఉంటాయని రాజ్యాంగం చెబుతోంది. అధికారంలో ఉన్నవారు, అధికారులు అందరూ ఈసీ నిబంధనల మేరకు పని చేయాలి. కానీ, మారుతున్న పరిణామాలతో ఈసీ కూడా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమ వుతోంది. విపక్షాలు కూడా ఈసీపై ఆరో పణలు చేస్తున్నాయి. ఈ క్రమంలో హైద రాబాద్‌లో ఇటీవల జరిగిన పరిణామాలపై ఈసీ మౌనం వహించడం విపక్షాల ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

**ప్రార్థన మందిరంపైకి బాణం**

హైదరాబాద్‌లో ఈసారి రాజకీయం గతంలో ఎన్నడూ లేనంతగా హీటెక్కుతోంది. పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎంఐఎకు కంచుకోటగా ఉన్న హైదరాబాద్‌లో పాగా వేయాలని కమలం ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇదిలా ఉంటే, శ్రీరామ నవమి సందర్భంగా పాతబస్తీలో బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో ఆమె రాము డిలా బాణం వదిలినట్లు యాక్షన్ చేశారు. అయితే ఈ బాణం అక్కడ ఉన్న ఓ ప్రార్థన మందిరంపైకి వదిలినట్లు ఉందని ఎంఐఎం ఆరోపిస్తోంది. ఈమేరకు ఓ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తోంది. దీనిపై మాధవీలత కూడా మండిపడ్డారు. ఎంఐఎం తీరును తప్పుపట్టారు. తాను ఏ మతాన్ని కించపర్చలేదని స్పష్టం చేశారు. గాలిలోకి బాణం వదిలానని చెప్పారు.

**ఈసీ మౌనం**

మాధవీలత తీరుపై ఎంఐఎం ఈసీకి ఫిర్యాదు కూడా చేసింది. సుమోటోగా కేసు నమోదు చేయాల్సిన ఈసీ ఫిర్యాదు చేసిన తర్వాత కూడా స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. వీడియోపై అందిన ఫిర్యాదులతో పోలీసులు ఐపీసీ సెక్షన్ 295/ఏ కింద కేసు నమోదు చేశారు. ఎన్నికల సంఘం మాత్రం దీనిపై ఇంతవరకు స్పందించలేదు.

**మాధవీలతపై చర్యకు డిమాండ్**

ఇదిలా ఉంటే, మాధవీలత తీరును ప్రత్యర్థి పార్టీలన్నీ తప్పుపడుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న పాతబస్తీలో గొడవలు సృష్టించేలా మాధవీలత ప్రయత్నిస్తున్నారని, ఆమెను పోటీకి అనర్హురాలుగా



ప్రకటించాలని ఈసీని కోరుతున్నారు. ఈసీ మాత్రం చర్యల దిశగా ఎలాంటి ప్రయత్నం చేయలేదు.

దీంతో ఈసీ బీజేపీకి అనుకూ లంగా వ్యవహరిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# త్రిముఖ పోరు

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో విచిత్ర రాజకీయం వాతావరణం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఉండగా, లోక్‌సభ ఎన్నికలు వచ్చే సరికి పరిణామాలు మారిపోయాయి. కేంద్రంలో ఏ ప్రభుత్వం కావాలో నిర్ణయిం చే ఈ ఎన్నికల్లో విజయం కోసం తెలంగా ణలో రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీతోపాటు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ హెూరాహెూరీగా తలపడుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల విజయాన్ని లోక్‌సభ ఎన్నికల్లో కొనసాగించాలని కాంగ్రెస్ ఉవ్విల్లూరుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి మోదీని ప్రధాని చేయాలని, మోదీనే దేశానికి రక్ష అన్న నినాదంతో దూసుకుపోతున్నాయి. ఇక బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఊరట పొందే ఫలితాల కోసం చెమ టోడుస్తోంది.

**ఒక్కో పార్టీకి ఒక్కో సమస్య**

ఇదిలా ఉంటే, ఎన్నికల వేళ మూడు పార్టీలు మూడు ప్రధాన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఎన్నికల్లో మెజారిటీ సీట్లు రాకపోతే లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందేమో అన్న ఆందోళన రేవంత్ సర్కార్‌కు నెలకొంది.




2019లోనే తెలంగాణ ప్రజలు బీజేపీకి మంచి ఫలితాలు ఇచ్చారని, ఈసారి అసెం బ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగినందున మరిన్ని మంచి స్థానాలు సాధించాలని కమలం నేతలు భావిస్తున్నారు. ఇక బీఆర్ ఎస్ పరిస్థితి మరీ విచిత్రంగా ఉంది. ఎన్ని కల్లో ఒక్కసీటు గెలవకపోయినా పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుందని గులాబీ నేతలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఆ పార్టీ అధినేత క్యాడర్‌లో ఊపు తెచ్చేం దుకు బస్సు యాత్ర చేపట్టబోతున్నారు.

**మూడు పార్టీల మైండ్‌గేమ్**

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పుడు తెలంగాణలో మూడు పార్టీలు మైండ్ గేమ్ ఆడుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కూలిపోతుందని బీజేపీ, బీఆర్ఎస్ ఆరోపిస్తున్నాయి. దీంతో లోపల ఆందోళన ఉన్నా రేవంత్ మాత్రం ఈ నినా దాన్ని తమకు అనుకూలంగా మార్చుకుం టున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని మరోమారు ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలను పార్టీలో చేర్చుకుంటూ కేసీఆర్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తే బీజేపీ ఒక్కటే కాస్త ప్రశాంతంగా ఉన్నట్లు కనిపిస్తోంది.అందుకే ఆ పార్టీ చాలా ధీమాగా పావులు కదుపుతోంది. ఇటు కాంగ్రెస్‌ను,ఆటు బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోంది.

**బీజేపీ జోలికి వెళ్లని బీఆర్ఎస్**

ఇదిలా ఉంటే, బీఆర్ఎస్ ప్రస్తుతం బీజేపీ జోలికి వెళ్లడంలేదు. అధికారంలో ఉన్నప్పుడు సొంత మీడియాలో మోదీపై, బీజేపీపై పుంకాను పుంకాలుగా కథనాలు రాసింది. కేసీఆర్ అయితే బీజేపీని బంగాళాఖాతంలో కలుపుతానని హెచ్చరించారు. తాజాగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేసీఆర్ బీజేపీని పల్లెత్తు మాట అనడం లేదు. కేటీఆర్, హరీశ్‌రావు కూడా మౌనం వహిస్తున్నారు. కేవలం కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఇదంతా కవిత కోసమే అని సీఎం రేవంత్ ఆరోపిస్తున్నారు. మరోవైపు కేసీఆర్, కేటీఆర్ మాత్రం రేవంత్ సర్కార్‌ను బీజేపీ కూలుస్తుందని, రేవంత్ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరతారని ఆరోపిస్తున్నారు. రేవంత్ మాత్రం తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే మాడి మసైపోతారని హెచ్చరిస్తున్నారు. ఎన్నిల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని ప్రచారం చేస్తున్నారు.మూడు పార్టీలు ఆడుతున్న మైండ్ గేమ్‌లో ఎవరు పైచేయి సాధిస్తారు అనేది జూన్ 4న తేలనుంది.

# మాదిగలకు సముచిత స్థానం కల్పించండి

- -సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ మాదిగ సంఘాల నేతలు.
- -మాదిగల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని వినతి.
- -80 లక్షల జనాభా గలిగిన మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.
- -అన్ని ప్రభుత్వ శాఖల్లో అణిచివేతకు గురయ్యేది మాదిగ జాతే.
- -అసెంబ్లీ పార్లమెంట్ టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగింది.
- -కేంద్ర రాష్ట్రాల్లో మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతుంది.
- -మాదిగ జాతి సామాన్యజనంలో కాంగ్రెస్ పార్టీపై బలమైన విశ్వాసముంది.



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సోమవారం తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాదిగల సమస్యల మీద జరుగుతున్న అన్యాయాల మీద మహా కూటమి వివరించడం జరిగింది. ముఖ్య మంత్రి ఆహ్వానాన్ని అందిపుచ్చుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కదిలి వచ్చిన మాదిగకుల పెద్దలు, మాదిగ మేధావులు,మాదిగ జాతి ప్రొఫెసర్లు,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు,వివిధ జిల్లాల మాదిగ సంఘాల ప్రతినిధులు,మాదిగ లాయర్స్ ఫెడరేషన్, మిక్కీ ప్రతినిధులు, మాదిగ మహిళా ప్రతినిధులు,మహా కూటమి సానుభూతిపరులు ప్రతి ఒక్కరికి జాతి పేరుపేరునా తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మాదిగ సంఘాల మహాకూటమి సమర్పించిన వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారానికి తక్షణమార్గం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు మాదిగ సంఘం నేతలు తెలిపారు. ఇప్పటికే వెనుకబడిన షెడ్యూల్ కుల జాతిగా మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుం దని సీఎం ముందు ఆవేదన వ్యక్తపరిచారు. రాజకీయపరంగా సీట్ల కేటాయింపులో సముచిత స్థానం దక్క పోవడం చాలా బాధాకరమని సీఎంకు గుర్తుచేశారు. విశ్వాసంతో పనిచేసే జాతుల్లో మాదిగ జాతి సమర్పణ ప్రత్యేకంగా ఉంటుందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

అవమానపడ్డ జాతిగా గుర్తింపు మోస్తున్న మాదిగ జాతి పట్ల ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించాలని కోరినట్లు సంఘం నేతల తెలిపారు. అన్ని రంగాల్లో వెనుకబడడానికి కారణం రాజకీయ శక్తులుగా ఎదగలేకపోవడమేనని తెలుపుతూ రాష్ట్రంలో నెలకొల్పబడుతున్న పరిణామాలు దృష్ట్యా అన్ని రంగాల్లో మాదిగ జాతి అభివృద్ధికి సహకరించాలని సీఎంను కోరినట్లు మహాకూటమి మాదిగ జాతి మేధావినేతలు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నేహా కేసును బీజేపీ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సిగ్గుచేటు




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**
నేహా హిరేమత్ హత్య కేసును బీజేపీ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సిగ్గుచేటు. రాష్ట్రంలో ఏ పనీ చేయకుండా 40శాతం కమీషన్ కొల్లగొడుతూ మైమరచిపోయిన బీజేపీ నేతలు మత విద్వేషాలను తెరపైకి తెస్తున్నారు. ఎక్కడ హత్య జరిగినా, హంతకుడు ముస్లిం అయితే, రాబందుల్లా పడిపోతారు. హంతకుడు హిందువు అయితే వెనుదిరిగి కూడా చూడదు. ఇలాంటి ప్రమాదకరమైన బీజేపీ వ్యక్తులను కన్నడిగులు నమ్మవద్దని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జగదీష్ వి సదమ్ పిలుపునిచ్చారు. నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హుబ్లీ నగరంలో నేహా హీరేమత్ హత్య యావత్ కర్ణాటకకు మచ్చ అని అన్నారు. ఇలాంటి చర్యలను ఆమ్ ఆద్మీ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణకు చట్ట సవరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి. ఢిల్లీలో నిర్భయ హత్య కేసు తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ దానిని సీరియస్‌గా తీసుకుని నిర్భయ చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం రూపకల్పనలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పాత్ర కీలకమని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీకి ఎలాంటి కంటెంట్ లేదని, అందుకే ఇలాంటి కేసులను రాజకీయంగా ఉపయోగించుకుంటోంది. నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం, రూపాయి విలువ క్షీణత, కరువు సాయం విడుదల చేయకపోవడం, రాజ్యాంగ వ్యతిరేక విధానాలు, మోదీ నిరంకుశ పాలనను ప్రజలకు తెలియజేయలేక, నేహా హత్య అంశాన్ని బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారు. మత ధ్రువీకరణ, అల్లర్లు, హత్యలపై బీజేపీ రాజకీయాలు చేసింది. ఈ విషయంలో ఓటర్లు జాగ్రత్తగా ఉండాలని, రాజకీయ నేతల ప్రభావానికి లోనుకాకుండా ఓటు వేయాలని జగదీష్ సదాం అభ్యర్థించారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోశాధికారి ప్రకాష్ నేదుంగడి మాట్లాడుతూ నేహా హిరేమత్ హత్య కేసు క్షమించరానిదని, ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో మహిళల రక్షణకు ప్రభుత్వాలు తగిన రక్షణ కల్పించాలన్నారు. అవినీతిపరులు, రేపిస్టులందరికీ బీజేపీ మద్దతిస్తోంది. అవినీతి, మహిళా న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ మత విద్వేషపూరిత ప్రసంగాలకు మోసపోవద్దని, ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన అవసరం

**జిడబ్ల్యుఎంసి, జై భీమ్ న్యూస్**
ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన అవసరం అని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపద్యంలో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106-వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి సంబందించి స్వీప్ -2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమంలో భాగం గా సోమవారం వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వరకు మెప్మా సిబ్బంది సీనియర్ సిటిజన్ లు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని జిల్లా నోడల్ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రయాణికులు రైల్వే సిబ్బంది ఆటో డ్రైవర్ లకు ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ కేవలం నాది ఒకే ఓటే కదా అనే నిర్లక్ష్య భావాన్ని వీడనాడాలని, ఒక్క ఓటు ద్వారా ఓటమి గెలుపులు నిర్ణయించబడ్డ దాఖలాలు ఎన్నో ఉన్నాయని, మనము మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోవడమే కాకుండా మన ఇరుగుపొరుగు వారు బంధువులు కూడా పోలింగ్ లో పాల్గొనేలా ప్రోత్సహించి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింటును నోడల్ అధికారి ప్రారంభించి సెల్ఫీ తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆట పాటల ద్వారా కార్యక్రమం కొనసాగింది ర్యాలీలో పాల్గొన్న వారితో అధికారులు ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ విశ్వజ టిఎంసి రమేష్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మల్లారెడ్డి సెక్రటరీ సంజీవరావుతోపాటు మెప్మా సీఓలు రమాదేవి, రజిత, ప్రవీణ్, సుజాత, శ్రీలత, రాజ్ కుమార్, అలీ పాల్గొన్నారు

# ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా అవకతవకలు చేస్తున్న ముఠా అరెస్టు




**పెద్దపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్(ఐజి) రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించడం జరిగింది.

**నిందితుల వివరాలు**
1) మల్లికార్జున్ హైదరాబాద్
2) సలీం జాఫర్ నర్సంపేట
3) వెంకటేష్ నర్సంపేట
4) దేవేందర్ మంచిర్యాల

**రికవరీ చేయబడిన వస్తువులు**
1) ఫేక్ ఫింగర్ ప్రింట్స్
2) ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారీకి సంబందించిన మెటీరియల్
3) అభ్యర్థుల అటెండన్స్ రిజిస్టర్ మరియు డాక్యుమెంట్
4)ల్యాప్ టాప్, బయోమెట్రిక్ మిషన్.

పోలీసుల వివరాల్లోకి వెళితే... కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి కౌశల్య కేంద్ర్ (పిఎంకెకె) అనే పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువత ఉపాధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ కోసం ఉచితంగా పలు కోర్స్ లను అందిస్తుంది. ఇట్టి స్కీం ను ప్రభుత్వం భోపాల్ కేంద్రంగా నిర్వహించబడుతున్న అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా దేశంలోని నిరుద్యోగ యువకులలో స్కిల్స్ డెవలప్మెంట్ ను పెంపొందించడం కొరకు ఇట్టి సంస్థ కు భాద్యతలు అప్పగించినది. ఈ సంస్థకు సంబందించి మన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నందు ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగింది. భోపాల్ లో హెడ్ ఆఫీస్ ఆర్గనైజర్ గా సాహిల్ వలి, తెలంగాణ హెడ్ ఆఫీస్ అయిన హైదరాబాద్ లోని మధురానగర్ నగర్ నందు వున్న ఆఫీస్ ఇంచార్జ్ గా ఆవునూరి శ్రీనివాస్ భాద్యతలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఆఫీస్ పరిధిలో మన రాష్ట్రంలో మంచిర్యాలతోపాటు హుజూర్ నగర్, జనగామ లో ఈ సంస్థ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు వున్నాయి. మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. గత 2020 నుంచి ఏడాదికి 320 మందికి చొప్పున ప్రతి సెంటర్ లో నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుచున్నది. యువకులకు ఇట్టి కోర్సులలో ట్రైనింగ్ కల్పించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కొక యువకునికి పదమూడు వేలు చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగినది. కానీ ఈ సవంత్సరం నుండి 720 మందికి పెంచినది, ఒక్కొక్క యువకుని ట్రైనింగ్ కొరకు మూడువేల రూపాయలు చొప్పున కేటాయించడం జరిగినది. ఇట్టి కోర్స్ లకు హాజరయ్యే అభ్యర్థుల అటెండెన్స్ ఆధారం గా మాత్రమే నిధులు కేటాయించ బడుతా యి. మంచిర్యాలలోని సెంటర్ లో ఈ సంవత్సరం 300 అభ్యర్థులు తమ పేర్లను నమోదుచేసుకోవడం జరిగింది. అందులో కూడా ప్రతి రోజు సగటున 50 మంది యువకులే హాజరు అవుచున్నారు. అందువలన సంస్థకు హాజరు శాతం ప్రకారం తక్కువ నిధులు కేటాయించబడుతున్నాయి. దానివలన సంస్థకు రాబడి తక్కువ కావడం వలన హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు సాహిల్ వలి, హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ ఆవునురి శ్రీనివాస్ సూచన మేరకు మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ మల్లికార్జున్ తనకు పరిచయస్థుడైనా నర్సంపేటకు చెందిన విజయ్ అనే వ్యక్తి సూచన మేరకు నర్సంపేటకు చెందిన సలీం జాఫర్, వెంకటేశ్వర్లుల సహాయంతో 250 మంది అభ్యర్థుల ఫేక్ ఫింగర్ ప్రింట్ లను తయారు చేసి గైర్హాజరు అయిన అభ్యర్థుల యొక్క అటెండెన్స్ ను కూడా అట్టి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా బయోమెట్రిక్ మిషన్ లో నమోదు చేసి అందరు అభ్యర్థులు హాజరు అయినట్లు రిపోర్ట్స్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులను కాజేయుచున్నారు. ఇట్టి స్కామ్ గురించి రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ కి సమాచారం రావడంతో వెంటనే టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపి మంచిర్యాలలో నిర్వహింపబడుతున్న సెంటర్ నందు సెర్చ్ చేసి అక్కడ ఆఫీస్ ఇంచార్జ్ గా వున్న దేవేందర్ ను విచారించగా ఈ యొక్క స్కామ్ గురించి తెలియడంతో సీపీ మంచిర్యాల పోలీస్ లను ఇట్టి స్కామ్ గురించి విచారణ చేయవలసిందిగా డీసీపీని ఆదేశించడంతో మంచిర్యాల పోలీస్ లు దేవేందర్ ను పట్టుకొని అతని ఆఫీస్ లో వున్న ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ను, ఆఫీస్ రికార్డ్స్ ను జప్తు చేసి ఇట్టి స్కామ్ నకు సంబందించి కేసు నమోదు చేసి గౌరవ సీపీ, డీసీపీల ఆదేశానుసరం విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీస్ లు హైదరాబాద్ కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేటకు చెందిన సలీం జాఫర్ ను మరియు వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారివద్దనుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రి ని రికవరీ చేయడం జరిగింది. ఇట్టి స్కామ్ లో ముఖ్య సూత్రదారులైన భోపాల్ కు చెందిన సాహిల్, హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్ తదుపరి విచారణ అనంతరం అరెస్ట్ చేయవలసి వున్నది.

## హైదరాబాద్‌లో బ్యూటీ క్లినిక్‌లపై అధికారుల దాడులు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**
హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో దీప్తి పర్మినెంట్ మేకాప్ అండ్ కాస్మోటిక్ క్లీనిక్, మాదాపూర్ లోని వీ - స్పార్క్ వెల్ నెస్ క్లీనిక్ లపై రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో వైద్యుల బృందం దాడులు నిర్వహించింది. ఈ దాడులలో ప్రభుత్వ అనుమతి (లైసెన్స్ ) లేకుండా అర్హులైన డెర్మటా లీజిస్ట్ లేకుండా స్కిన్ ట్రీట్‌మెంట్ ఇస్తున్నట్లుగా తేలింది. అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా డ్రగ్స్ లైసెన్స్ లేకుండా బ్యూటీ ప్రొడక్ట్సను విక్రయిస్తున్నారని వైద్య బృందం గుర్తించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు దీప్తి పర్మినెంట్ మేకాప్ అండ్ కాస్మోటిక్ క్లీనిక్, మాదాపూర్ లోని వీ - స్పార్క్ వెల్ నెస్ క్లీనిక్ లకు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, సరియైన డాక్టర్‌లు లేకుండా కొనసాగే క్లీనిక్ లను ప్రజలు గుర్తించి వెళ్లకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## బహిరంగ సభా స్థలం పరిశీలన






**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్:**
ఈ నెల 24న కాజీపేట మండలం మడికొండలో నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ భహిరంగ సభా స్థలాన్ని పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరం గల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హాజరువనున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని నేతలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ రక్షణ అందరి బాధ్యత




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**
జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ తో పాటు పర్యావరణానికి పెనుముప్పును కలిగించే అనర్థాలను నియంత్రించినప్పుడే ధరిత్రి బాగుంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత నాలుగు నెలల నుండి కలెక్టరేట్ లో ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడంలో అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ప్లాస్టిక్ నియంత్రణతో పాటు తడి, పొడి చెత్త నిర్వహణ పట్ల అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఎ ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన సంచులను కలెక్టర్ చేతుల మీదుగా వివిధ శాఖల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్ర, డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా సంక్షేమ అధికారి కె మధురిమ, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస రావు, వ్యవసాయ జెడి రవీందర్ సింగ్, జిల్లా సహకార శాఖ అధికారి నాగేశ్వరరావు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ పసునూరి సంపత్ కుమార్, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుదికి జీవిత ఖైదు

**వరంగల్, జై భీమ్ క్రైమ్ న్యూస్:**

హత్య కేసులో నిందితుదికి జీవిత ఖైదు, నాలుగు వేల రూపాయల జరిమానా విధిస్తూ శిక్ష ఖరారు చేసిన రెండవ ఏడిజే (ఎస్సీ/ఎస్టి) న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. హనుమకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్ కేసు పూర్తి వివరాలు తెలుపుతూ 2017 సంవత్సరంలో నద్దునూరి రమేష్ కుమారుడు అయినా మృతుడు నద్దునూరి మురళిని పాత గొడవలను మనస్సులో పెట్టుకొని నేరస్తుడైన జనగాని సృజన్, అతడు తన కుమారున్ని కత్తితో పొడువగా మృతుడు చికిత్స పొందుతూ మృతి చెందాడని దరఖాస్తు ఇవ్వగా అప్పటి దర్యాప్తు అధికారి జి రాజేంద్రప్రసాద్ ఏసిపి హనుమకొండ, దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ వేయగా కోర్టులో సాక్షులను సక్రమంగా ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ ఎం సుభాష్ నేరస్తుడికి శిక్షపడేలాగా గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం సత్యనారాయణ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(గ్రేడ్ 1), హనుమకొండ ఏసిపి కె దేవేందర్ రెడ్డి సూచనల మేరకు ఎప్పటికప్పుడు కోర్టులో ట్రయల్ నడిపించినామని హనుమకొండ ఇన్స్పెక్టర్ తెలిపినాడు. ఏసిపి, ఉన్నతాధికారులందరూ కోర్టు కానిస్టేబుల్ ఎం సుభాష్ ప్రశంసించినారని తెలిపినాడు.

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్:**

మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర సదస్సు జరుగుతుందని, ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి రమాదేవి తెలిపారు. హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్రంట్ కరపత్రమును ఆవిష్కరించారు. ఈ సదస్సుకు ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణ్ అధ్యక్షత వహిస్తారని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్, హరగోపాల్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ప్రొఫెసర్ చింతకింది కాసిం సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి టీపీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ ఏ నరసింహారెడ్డి తదితరులు ప్రసంగిస్తారని ఆమె తెలిపారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి, చైతన్య మహిళా సమాఖ్య నాయకురాలు కళ టీపీజాక్ కోకన్వీనర్ ప్రవీణ్, టీపీఎఫ్ నాయకులు గద్దల సంజీవ, పౌర హక్కుల సంఘం నాయకులు జయంత్, సదానందం సుదర్శన్ రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ విమానాశ్రయంపై కదలిక



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ప్రాంతీయ విమానాశ్రయ నిర్మాణం వ్యవహారంలో కదలిక వస్తోంది. ప్రాథమిక భూ సర్వే కోసం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) కసరత్తు చేపట్టింది. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం అదనపు భూమి కేటాయించటంతో ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన హెలికాప్టర్లు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించాయి. విమానాశ్రయం అభివృద్ధి చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.750కోట్ల వరకు వెచ్చించాల్సి ఉన్నట్లు సమాచారం.

# నిజామాబాద్ జిల్లాలో వడ్ల లారీ బోల్తా

**నిజామాబాద్ జిల్లా, జై భీమ్ న్యూస్**



డిచ్ పల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదుట వడ్లలోడుతో వెళ్తున్న లారీ అధికలోడు కారణంగా ఈరోజు మధ్యాహ్నం బోల్తాపడింది. లారీ సిరికొండ మండలం నుంచి నిజామాబాద్ లోని ఒక రైసు మిల్లుకు వెళ్లుండగా మార్గ మధ్యంలోని డిచ్ పల్లి కి రాగానే ఆధికలోడు వల్ల వడ్లసంచులు పూర్తిగా ఒకవైపు వంగిపోవడంతో మెల్లిగా బోల్తాపడింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. డ్రైవర్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. బోల్తా పడగానే క్యాబిన్ లోపల నుంచి డ్రైవర్ బయటకు వచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డి సార్ శిక్షణకు పంపండి

- ఆర్డర్లు ఇచ్చారు ఆయా కమిషనరేట్ లలో కానీ ట్రైనింగుకు పంపడంలేదు
-పీసీ అభ్యర్థులకు మొదలైన మరో తిప్పలు.
-అమ్మాయిలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అరిగోసబడుతున్న కనికరమెక్కడ.
-పీసీ అభ్యర్థులను తక్షణమే శిక్షణ అనుమతించాలి.
-ప్రభుత్వం చోరువా చూపాలి.
-ఎన్నికల హడావుడిలో వాళ్ళని పక్కనపెట్టవద్దు.
-ప్రభుత్వం ట్రైనింగ్ ఐజి మేడం కనికరించాలి అభ్యర్థులను శిక్షణకు పంపాలి.
-పీసీ అభ్యర్థులకు తక్షణం న్యాయం చేయాలి బరిగెల శివ.







**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా పీసి అభ్యర్థులకు అండగా నిలిచి అలుపెరుగని పోరాటం చేసిన జై భీమ్ సంస్థ అధినేత బరిగెల శివ ఒంటరి పోరాటంతో ప్రభుత్వం స్పందించి రాష్ట్ర పోలీస్ బోర్డు ఉన్నత అధికారులకు పీసీ అభ్యర్థుల కేసులపై విచారణ కమిటీ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా బోర్డు చైర్మన్ అడిషనల్ డీజీపీ శ్రీనివాసరావుకు పూర్తి బాధ్యతలు అప్పగించగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తన పరిధిలో విచారణ కమిటీ నిర్వహించుకొని పీసీ అభ్యర్థులు అటేస్టేషన్ ఫారంలో పొందుపరిచిన వివరాలును పరిగణలోకి తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా నిఘావిభాగం నుండి పంపబడిన అభ్యర్థుల వ్యక్తిగత విచారణ నివేదికలను పరిశీలించి. రాష్ట్రవ్యాప్తంగా 158 మంది ఈసీ అభ్యర్థులకు క్లియరెన్స్ జారీచేస్తూ రాష్ట్ర పోలీస్ బోర్డు శాఖ కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. అందులో భాగంగా టిఎస్ఎస్పి విభాగం నుండి పీసీ 80 మంది అభ్యర్థులను తక్షణమే పోలీస్ శిక్షణకు అనుమతించి పంపించగా సివిల్ 34 ఏఆర్ 31 ఎస్పిఎఫ్ 3 మొత్తం కలిపి 67 మంది పీసీ అభ్యర్థులను పోలీస్ బోర్డ్ ఉత్తర్వులకు అనుగుణంగా శిక్షణకు అనుమతించకపోవడం మరో వెలితిగావుంది. విచారణలో భాగంగా అర్హులైన పీసీ అభ్యర్థులను శిక్షణకు అనుమతించాలని కోరుతున్నారు. కేసుల విచారణ పూర్తయ్యాక పీసీ అభ్యర్థుల శిక్షణపై నిర్లక్ష్య ధోరణి కొనసాగుతున్నందున ఈనెల 18న పీసి అభ్యర్థులు డీజీ కార్యాలయంలో ఆర్జి పెట్టుకున్నారు. పిసీ అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా మొదట నుండి జై భీమ్ సంస్థల అధినేత అండగా నిలుస్తుండడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పీసీ అభ్యర్థులకు అన్ని రకాల విచారణలు పూర్తై క్లియరెన్స్ పొందినప్పటికీ శిక్షణకు అనుమతించడంలో జాప్యం జరుగుతున్నందున పీసీ అభ్యర్థులు కుటుంబాలు సతమతమవుతూ ప్రభుత్వం తక్షణమే సహాయంచేసి తమకర్తవ్యం నెరవేర్చాలని వేడుకుంటున్నారు. అమ్మాయిలు సహితం ఉద్యోగ శిక్షణకు అనుమతించాలని చేస్తున్న పోరుబాటలో భాగంగా న్యాయం జరిగేలా సహకారం అందించాలని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని, టీఎస్ఎల్పిఆర్బి చైర్మన్ అడిషనల్ డీజీ శ్రీనివాసరావును వేడుకుంటున్నారు.

# జనజాతర 'సభ' జయప్రదం చేయండి

-బీఆర్ఎస్, బిజెపి పార్టీలు వరంగల్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.
-వరంగల్ ప్రజలను ఓట్లు అడగడానికి ప్రతిపక్షాలకు సిగ్గుండాలి.
-ఇప్పటివరకు 251 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం.
-రాష్ట్రంలో గత పాలకుల పుణ్యాన వరంగల్ జిల్లా పూర్తిగా నష్టపోయింది.
-ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా చిరస్థాయి కట్టడాలన్నీ కాంగ్రెస్ నిర్మించినవే.
-అసాధ్యమైన వాటిని సాధ్యంచేసి చూపిస్తున్నాం.
-విపక్షాలకు దమ్ముంటే చేసినవి చెప్పండి.
-మీపాలన దరిద్రం నుండి ప్రజలు ఇప్పుడిప్పుడే మేల్కొంటున్నారు.
-కులం,మతం, ప్రాంతాలను రెచ్చగొట్టడం బిజెపి కుట్రలు.
-కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజాసేవకే పరిమితం.
- ప్రజల్లో అభద్రత భావం పోవాలంటే కాంగ్రెస్తోనే సాధ్యం.
-దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది.
-పాత్రికేయ సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. కేఆర్ నాగరాజు.



**హన్మకొండ జై భీమ్ న్యూస్:**

దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట శాసనసభ్యులు, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హన్మమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించి ప్రతిపక్షాలపై ఘాటు వాక్యాలతో స్పందించారు. భారతదేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచడానికి సంసిద్ధులయ్యారని తెలిపారు. వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో వెనుకబడడానికి కారణం గత పాలకుల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధత పాలనేనని అన్నారు. వరంగల్ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాల్సివుండగా వరంగల్ అభివృద్ధిని కుంటుపరచి ప్రజల్ని మోసం చేశారని దుయ్యపట్టారు. ఏ మొహం పెట్టుకొని వరంగల్ ప్రజల్ని ఓట్లు అడుగుతున్నారని నాయకులను ఘాటుగా విమర్శించారు. భారతదేశంలో రామరాజ్యం శాశ్వతంగా నిలిచివుండాలంటే ప్రజల్లో అభద్రతభావం పోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 24న కాంగ్రెస్ పార్టీ తలపెట్టబోయే జనజాతర సభకు ప్రజలు, విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, సామాన్య ప్రజానీకం, అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరినారు. వెనుకబడిన ఉమ్మడి వరంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి పదంలోనికి నడిపించడానికి ఎన్నో కష్టాలు పడుతున్నామన్నారు. ఇప్పటికే 251 కోట్ల నిధులను తీసుకొచ్చి హన్మమకొండ కాజీపేట వర్ధన్నపేట వరంగల్ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టంచేశారు. సుమారు 7 లక్షల కోట్ల అప్పు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై భారంగా మోపబడిందని తెలుపుతూ భీఆర్ఎస్, బిజెపిలు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోయారని విమర్శించారు. పదేపదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని పగటి కలలు కంటున్న కేసీఆర్ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కిటికీలు తెలిస్తేనే కోకోల్లాల్లో ఇతర పార్టీల నుండి పెద్ద సంఖ్యలో ఖాళీ అవుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలుపుతూ ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తలుపులు తెరిస్తే భీఆర్ఎస్ పరిస్థితి ఏమవుతుందో వాళ్ళకే వదిలేస్తున్నామన్నారు. కులాలను మతాల ను, ప్రాంతాలను రెచ్చగొడుతూ బిజెపి పార్టీ సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే టెర్రరిస్టులు తయారవుతారని విమర్శలు చేస్తున్న బిజెపి పార్టీ నాయకులు స్పష్టత లేని విమర్శలు చేస్తున్నారని వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు తీవ్రంగా హెచ్చరి ంచారు. రామరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు అభద్రతా భావానికిలోను కావద్దని పిలుపునిచ్చారు గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన హాయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు జరిగిన తీవ్రమైన నష్టం నేడు స్పష్టంగా కండ్లకద్దినట్టు కనిపిస్తుందని వర్ణించారు. విభజన చట్టంలోని హామీలను కేవలం ఒక్కటి కూడా వరంగల్లో అమలు పరచకపోవడం ఎంత దౌర్భాగ్యమ న్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ప్రభావం వీస్తుందని దేశ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని బలపరచబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం నుండి అధిక నిధులను ఉమ్మడి వరంగల్ ప్రాంత అభివృద్ధికి తీసుకు రాగలమని దీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కేఆర్ నాగరాజు లతోపాటు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన నాయకులు కత్తి వెంకటస్వామి ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కూచన రవళి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్ ఎంపీ పసునూరి దయాకర్ కుమారులు, ఇతర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న ఇంటర్ ఫలితాలు

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఇంటర్మీయట్ పరీక్షల ఫలితాలను ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ సోమవారం వెల్లడించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ఒకేసారి ప్రకటించనున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఫస్టియర్, సెకండియర్‌లో కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10వ తేదీ వరకు మూల్యాంకణం పూర్తయ్యింది. అయితే, మార్కుల నమోదు పాటు సాంకేతికంగా ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు జాగ్రత్తలు చేపట్టారు. జవాబుపత్రాలను మూడేసి సార్లు పరిశీలించడంతో పాటు కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఇక గతేడాది మే 9న ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. సారి 15 రోజుల ముందే ఫలితాలను వెల్లడించాలని బోర్డు నిర్ణయించింది. ఫలితాల కోసం tsbie.cgg.gov.in, results.cgg.gov.in వెబ్‌సైట్లలో సంప్రదించాలని ఇంటర్ బోర్డు సూచించింది. ఫలితాల ప్రకటన అనంతరం విద్యార్థుల సౌలభ్యం కోసం మార్కుల జాబితాను వివిధ మార్గాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు బోర్డు వివరించింది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# సీఏఏపై అమెరికా నివేదిక.. భారత రాజ్యాంగ ఉల్లంఘన!

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

భారత ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చటం (సీఏఏ)లోని కొన్ని నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే అవకాశం ఉందని అమెరికా కాంగ్రెస్ (చట్టసభ)లోని స్వతంత్ర పరిశోధన విభాగం పేర్కొంది. నాలుగేళ్ల క్రితం భారత పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ చట్టం( సీఏఏ) మార్చిలో అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సీఏఏలోని కొన్ని నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయని అమెరికాకు చెందిన కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) విభాగం ఓ నివేదిక ప్రచురించింది. 'పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)లోని కొన్ని కీలకమైన నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయి. మూడు దేశాల నుంచి ముస్లింలు తప్ప మిగతా ఆరు మాతాలకు చెందిన వారికి పౌరసత్వం కల్పించటం రాజ్యాంగం ఉల్లంఘన. హిందూ మెజార్టీ దేశంలో ముస్లిం వ్యతిరేక అజెండా... భారత్ లౌకిక విధానం, అంతర్జాతీయ మానవ హక్కుల నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తోంది. భారత్‌లోని అధికార బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ చట్టం తీసుకువచ్చింది. కేవలం ఆమోదం పొందిన మతాలకు మాత్రమే సీఏఏ వర్తిస్తుంది. మిగతా వాటికి ఆ సౌలభ్యం లేదు. భారత్‌లోని లౌకిక ధర్మాన్ని దెబ్బతీసి హిందూ మేజార్టీ సమాజాన్ని స్థాపించాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది' అని కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) పేర్కొంది. కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) వ్యక్తం చేసే భావాలు స్వాతంత్రమైనవి.. వాటితో అమెరికా కాంగ్రెస్‌కు సంబంధం లేదని తెలిపింది. ఇక.. మార్చిలో సీఏఏ అమలు నోటిఫికేషన్




విడుదలైన సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. భారత్ ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై తాము పరిశీలన చేస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు.. సీఏఏ అమలకు సంబంధించి అధికార బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశారు. సీఏఏను అమలు చేయవద్దని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. అయితే సీఏఏ అమలు వల్ల దేశంలో ఉన్న ప్రజలకు పౌరసత్వం రద్దు కాదని స్పష్టం చేసింది కేంద్ర ప్రభుత్వం.

# అమెరికన్ ట్యాంకులపై రష్యన్ డ్రోన్ల వేట

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ఉక్రెయిన్‌కు సరఫరా చేసిన ఖరీదైన అమెరికన్ ఎమ్1 అబ్రమ్స్ ట్యాంకులు నామమాత్రపు విలువ చేసే రష్యన్ డ్రోన్‌ల బారిన పడుతున్నాయని, అమెరికన్ సైన్యానికి సంబంధించిన అత్యంత శక్తివంతమైన చిహ్నాలలో ఒకటైన అబ్రమ్స్ ట్యాంకులు కూడా దాడులకు అభేద్యమైనవి కావని న్యూయార్క్ టైమ్స్ శనివారం రిపోర్ట్ చేసింది. అమెరికా అందించిన 31 అబ్రమ్స్ ట్యాంకులలో కనీసం ఐదు ట్యాంకులను ఇప్పటికే రష్యా ధ్వంసం చేసింది. మరో మూడు కొంతవరకు దెబ్బతిన్నాయి అని న్యూయార్క్ టైమ్స్ రాసింది. చాలా సందర్భాలలో, ట్యాంక్‌లు "ఫస్ట్-పర్సన్-వ్యూ(ఎఫ్‌పీవీ) కమికేజ్ డ్రోన్‌ల ద్వారా ధ్వంసమ య్యాయి. వీటిని లాయిటరింగ్ మందుగుండు సామగ్రి అని కూడా పిలుస్తారు. ఈ డ్రోన్‌లు తమ లక్ష్యాలను ఛేదించే ముందు యుక్తిని ప్రదర్శించగలవు. కనీసం ఒక సందర్భంలో రష్యా టి-72బి3 ప్రధాన యుద్ధ ట్యాంక్‌తో జరిగిన ద్వంద్వ పోరాటంలో అబ్రమ్స్ ట్యాంక్‌ను ఉప సంహరించటం జరిగింది. అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను నాశనం చేసినట్లు చూపే డ్రోన్ల ద్వారా తీసిన అనేక వీడియోలను రష్యన్ సైన్యం ప్రసారం చేసింది. 'కొందరు అధికారులు, నిపుణులు మొదట్లో ఊహించిన దానికంటే భిన్నంగా డ్రోన్‌లను పేల్చడం ద్వారా ట్యాంకులను మరింత సులభంగా నాశనం చేయవచ్చని తేలింది' అని న్యూయార్క్ టైమ్స్ రాసింది. ఈ పరిస్థితిని నమ్మలేనిదిగా ఆస్ట్రియన్ చరిత్రకారుడు, సైనిక నిపుణుడు కల్నల్ మార్కస్ రీస్నర్ అభివర్ణించినట్టు టైమ్స్ పేర్కొంది. రష్యన్ డ్రోన్లు 'అత్యంత చౌకగా లభించే కచ్చితమైన ట్యాంక్ కిల్లర్స్' అని ఆ పత్రిక రాసింది. రష్యన్ డ్రోన్ల కచ్చితత్వం 90 శాతం మించిపోయిందని, అవి ట్యాంకుల బలహీనమైన ప్రదేశాలను ఛేదించగలవని న్యూయార్క్ టైమ్స్ పొగిడింది. 500 డాలర్ల కంటే తక్కువ వ్యయంతో లభించే రష్యా డ్రోన్ కోటిడాలర్ల విలువ చేసే అబ్రమ్స్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుందని, అలా జరగకుండా తప్పించుకోవటం సాధ్యపడదని కూడా టైమ్స్ రాసింది. డాన్‌బాస్ ప్రాంతంలోగల అవదీవ్కా నగరాన్ని స్వాధీనం చేసుకోవటాన్ని గానీ, రష్యా దళాల పురోగమనాన్ని గానీ ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేసిన 31 అబ్రమ్స్ ట్యాంకులు ఆపలేకపోయాయి.

# సిరియాలోని అమెరికా సైనిక స్థావరంపై రాకెట్ల దాడి!

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం మరింత తీవ్రమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇరాక్‌లోని ఓ ఇరాన్ అనుకూల సైనిక స్థావరంపై జరిగిన దాడులు మరవక ముందే ఇరాక్..సిరియాలోని అమెరికా స్థావరాలపైకి ఐదు రాకెట్లు ప్రయోగించినట్లు ఇద్దరు భద్రతా అధికారులు పేర్కొన్నారు. ఈశాన్య సిరియాలోని అమెరికా మిలిటరీ బేస్‌పై ఆదివారం ఇరాక్ ఐదు రాకెట్లను ప్రయోగించిందని తెలిపారు. ఇరాక్‌లోని జుమ్మర్ నగరం నుంచి సిరియాలోని అమెరికా మిలిటరీ బేస్‌పై రాకెట్ల ప్రయోగం జరిగినట్లు అంతర్జాతీయు మీడియా సైతం పేర్కొంది. ఇరాక్‌లో ఇరాన్‌కు మద్దతు ఇచ్చే గ్రూప్‌లు.. యూఎస్ దళాలపై ఫిబ్రవరిలో దాడులు చేయటం ఆపేసిన తర్వాత మళ్లీ తొలిసారి అమెరికా సైనిక స్థావరాలపై దాడులకు ప్రత్నించినట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఇరాక్ ప్రధాన మంత్రి మహమ్మద్ షియా అల్ సుదాని అమెరికా



పర్యటన ముగిసిన మరుసటి రోజే ఈ దాడులు జరపటం గమనార్హం. జుమ్మర్ నగరంలో ఓ ట్రక్కులో రాకెట్ లాంచర్ అమర్చి ఉందని భద్రత వర్గాలు పేర్కొన్నాయి. అదే విధంగా యుద్ధ విమానాలు ఆకాశంలో ఉన్న సమయంలో కాల్పులు జరపని రాకెట్ల పేలుడుతో ట్రక్కులో మంటలు చెలరేగాయని ఓ సైనిక అధికారి పేర్కొన్నారు. 'మేము ఈ ఘటనపై పరిశీలన చేస్తే?.. తప్ప ట్రక్కుపై యుద్ధ విమానాలు బాంబు దాడి చేశాయని నిర్ధారించలేము. తదుపరి విచారణ కోసం ట్రక్కును స్వాధీనం చేసుకున్నాం. వైమానిక దాడి వల్లనే ట్రక్కు ధ్వంసమైనట్లు ప్రథమిక విచారణలో తేలింది' అని ఇరాక్ సైనిక అధికారి తెలిపారు. ఇరాక్‌లోని ఓ ఇరాన్ అనుకూల సైనిక స్థావరంపై ఐదు దాడులు జరిగిన విషయం తెలిసిందే. కాల్సోబేస్‌పై జరిగిన ఈ దాడుల్లో హషద్ అల్‌షాబీ గ్రూపునకు చెందిన ఒకరు చనిపోగా 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఐసిస్ ఉగ్రసంస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈ గ్రూపు ఇరాక్‌లో పనిచేస్తోంది. మరోవైపు.. ఈ దాడికి తమకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా స్పష్టంచేసింది. కాగా ఇస్ఫాహాన్ నగరంపై దాడి చేసింది

ఇజ్రాయెలే అని తేలితే... ఆ దేశం తీవ్ర ప్రతీకార దాడులను ఎదుర్కోక తప్పదని ఇరాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇక.. ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది.

# అమెరికా పౌరసత్వాల్లో భారత్ రికార్డ్

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

అమెరికా పౌరసత్వాల్లో భారతీయులు రికార్డ్ సృష్టించారు. 2022లో 65,960 మంది భారతీయులు అధికారికంగా అమెరికా పౌరులుగా మారారు. తాజా కాంగ్రెషనల్ నివేదిక ప్రకారం..అమెరికాలో కొత్తగా పౌరసత్వాలు పొందినవారిలో మెక్సికో తర్వాత భారత్ రెండవ అతిపెద్ద మూలాధార దేశంగా ఉంది. యూఎస్ సెన్సెస్ బ్యూరోకు చెందిన అమెరికన్ కమ్యూనిటీ సర్వే డేటా ప్రకారం, 2022లో 4.6 కోట్ల మంది విదేశాల్లో జన్మించిన పౌరులు యునైటెడ్ స్టేట్స్‌లో నివసించినట్లు అంచనా. ఇది మొత్తం యూఎస్ జనాభా 33.3 కోట్లలో దాదాపు 14 శాతం. వీరిలో 2.45 మిలియన్ల మంది అంటే దాదాపు 53 శాతం మంది సహజ పౌరులుగా తమ స్థితిని నివేదించారు. ఇండిపెండెంట్ కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ ఏప్రిల్ 15 నాటి తాజా "యూఎస్ నేచురలైజేషన్ పాలసీ" నివేదిక ప్రకారం.. 2022 ఆర్థిక సంవత్సరంలో 9,69,380 మంది సహజసిద్ధమైన యూఎస్ పౌరులుగా మారారు. "మెక్సికోలో జన్మించిన వారు అత్యధిక సంఖ్యలో సహజీకరణలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత్, ఫిలిప్పీన్స్, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్ నుంచి వచ్చిన వ్యక్తులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు" అని నివేదిక పేర్కొంది. అందుబాటులో ఉన్న తాజా డేటా ఆధారంగా, 2022లో 128,878 మంది మెక్సికన్ పౌరులు అమెరికన్ పౌరులుగా మారారని సీఆర్ఎస్ తెలిపింది. వారి తర్వాతి స్థానాల్లో భారతీయులు (65,960), ఫిలిప్పీన్స్ (53,413), క్యూబా (46,913), డొమినికన్ రిపబ్లిక్ (34,525), వియత్నాం (33,246), చైనా (27.038) ఉన్నారు. సీఆర్ఎస్ ప్రకారం 2023 నాటికి, 28,31,330 మంది విదేశీ అమెరికన్లు భారత్‌కు చెందినవారు.

## అమెరికాలోని రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలంగాణ విద్యార్థులు మృతి

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

అమెరికాలో శనివారం రాత్రి (భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం) జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలంగాణ విద్యార్థులు మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ స్వాతి, డాక్టర్ నవీన్ దంపతుల కుమారుడు నివేశ్ (20), జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లికి చెందిన స్వర్ణకారుడు పార్శి కమల్‌కుమార్, పద్మ దంపతుల పెద్ద కుమారుడు గౌతమ్‌కుమార్ (19) అమెరికాలోని అరిజోనా స్టేట్ విశ్వవిద్యాలయంలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నారు. శనివారం రాత్రి ఈ ఇద్దరు తమ స్నేహితులతో కలిసి విశ్వవిద్యాలయం నుంచి ఇంటికి కారులో వస్తుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం వీరి వాహనాన్ని బలంగా ఢకొట్టింది. ఈ ప్రమాదంలో వెనక సీట్లో కూర్చున్న నివేశ్, గౌతమ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు అక్కడి పోలీసులు ఆదివారం మధ్యాహ్నం మఅతుల తల్లిదండ్రుల కు సమాచారం అందించారు. గౌతమ్‌కుమార్ మృతదేహం స్వగ్రామం చేరుకోవడానికి రెండు మూడు రోజుల సమయం పడుతుందని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. నివేశ్ మృతదేహాన్ని హుజూరాబాద్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## రఫాపై వరుస బాంబు దాడులు

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

అమెరికా అండ చూసుకుని యథేచ్ఛగా చెలరేగుతున్న ఇజ్రాయిల్ తాజాగా దక్షిణ గాజాలోని రఫాపై పెద్దయెత్తున దాడులకు తెగబడింది. దక్షిణ గాజాలోని ఈ నగరంపై జరిపిన వైమానిక దాడుల్లో 14 మంది పిల్లలతో సహా 19 మంది చనిపోయారు. అంతకు ముందు రోజు ఇదే ప్రాంతంలో ఆరుగురు చిన్నారులతో సహా తొమ్మిది మందిని ఇజ్రాయిల్ సైన్యం పొట్టనబెట్టుకుంది. మరణించినవారిలో ఓ నిండు గర్భిణి కూడా ఉంది. ఆమె ప్రాణాలను కాపాడేందుకు ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కానీ, ఆమె గర్భంలో ఉన్న బేబీని సురక్షితంగా బయటకు తీశామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మరో వైపు వెస్ట్ బ్యాంక్‌లోని శరణార్థి శిబిరాలపైనా అది బాంబు దాడులకు తెగబడి అనేక మందిని అమానుషంగా పొట్టనపెట్టుకుంది. అదే సమయంలో అమెరికా ఇజ్రాయిల్‌కు 2, 600 కోట్ల అత్యవసర సాయాన్ని అడ్వాన్స్‌గా అందజేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను అమెరికన్ కాంగ్రెస్ శుక్రవారం ఆమోదించింది. గత ఏడు మాసాలుగా ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న ఊచకోతలో మృతుల సంఖ్య 34 వేలు దాటింది. గాజాలోని రెండు అతిపెద్ద నగరాలు ధ్వంసమయ్యాయి. గాజా జనాభాలో 80 శాతానికి పైగా ఇళ్లను వీడి ఇతర ప్రాంతాలకు పారిపోయారు. గాజా ప్రజలకు మానవతా సాయం అందకుండా ఇజ్రాయిల్ అడ్డుకోవడంతో అనేక మంది చిన్నారులు, వృద్ధులు ఆకలి రక్కసిబారిన పడుతున్నారు. గాజలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా అంతర్జాతీయ సమాజం చేస్తున్న విజ్ఞప్తులను నెతన్యాహు ప్రభుత్వం బేఖాతరు చేస్తోంది. రఫాపై నిరంతర దాడులు చేస్తూ ఈ ప్రాంతంలో పెను విపత్తును సృష్టిస్తోంది. ఇంకో వైపు వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనా శరణార్థి శిబిరంపై భయంకరమైన దాడులకు దిగుతోంది. పాలస్తీనీయులపైకి ఇజ్రాయిలీ సెట్లర్లచే దాడులు చేయిస్తోంది. మానవ హక్కులను కాలరాస్తోంది. ఇజ్రాయిల్ దాష్టీకాలకు వ్యతిరేకంగా వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనీయులు పెద్దయెత్తున ఆందోళనలు చేపట్టారు. ఇదేదో ఇజ్రాయిల్ సైన్యంలోని ఒక చిన్న విభాగం చేసిన తప్పిదంగా చిత్రించేందుకు అమెరికా ప్రయత్నించింది. ఇజ్రాయిల్ రక్షణ దళానికి చెందిన నెట్జా యహుదా బెటాలియన్‌పై ఆంక్షలు విధించబోతున్నట్లు అమెరికన్ మీడియా ద్వారా లీకులిస్తోంది.

## ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై ఇజ్రాయిల్ దాడి ..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ దళాలు విరుచుకుపడ్డాయి. శనివారం జరిపిన దాడిలో 14 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు పాలస్తీనా అధికారులు తెలిపారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఇజ్రాయిల్ దళాల దాడిలో గాయపడిన పాలస్తీనియన్లను తరలించేందుకు వెళ్లిన ఓ అంబులెన్స్ డ్రైవర్ కూడా మరణించినట్లు పేర్కొన్నారు. పాలస్తీనా నగరమైన తుల్కర్మ్‌కు సమీపంలో ఉన్న నూర్ షామ్స్ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ దళాలు దాడిని ప్రారంభించాయని, శనివారం వరకు కాల్పులు జరుపుతూనే ఉన్నాయని అన్నారు. సుమారు 10 లక్షల మంది పాలస్తీనియన్లు ఆశ్రయం పొందుతున్న దక్షిణ నగరమైన రఫా, సెంట్రల్ గాజాలోని అల్ నుసైరత్, ఉత్తరాన అల్ జబాలియా ప్రాంతాలపై ఇజ్రాయిల్ దళాలు దాడులు జరిపాయని హమాస్ మీడియా పేర్కొంది. సెంట్రల్ గాజాలోని అన్ నుసైరత్‌లో ఐదు నివాసాలు ధ్వంసమయ్యాయని తెలిపింది. రఫాలో ఓ ఇంటిపై జరిపిన దాడిలో తండ్రి, కుమార్తె మరణించారని పాలస్తీనా మీడియా వెల్లడించింది. ఈ దాడిలో ఓ గర్భిణీ కూడా మరణించారని, కానీ శిశువును వైద్యులు రక్షించగలిగారని తెలిపింది. శిశువు ఆ కుటుంబంలో శిశువు మాత్రమే జీవించి ఉందని వైద్యులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో ఇజ్రాయిల్ దాడుల్లో 37 మంది పాలస్తీనియన్లు మరణించగా, 68 మంది గాయపడ్డారని పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు.

# ఒకే నెలలో కమల్ రెండు సినిమాలు..?



**జై భీమ్ న్యూస్ ,సినిమా:**
లోక నాయకుడు కమల్ హాసన్ కొంత కాలం క్రితం లోకేష్ కనకరాజు దర్శకత్వంలో రూపొందిన విక్రమ్ అనే సినిమాలో హీరోగా నటించిన అదిరిపోయే రేంజ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న విషయం మన అందరికీ తెలిసిందే.ఈ మూవీ తర్వాత కమల్ వరుస పెట్టి సినిమాలను ఓకే చేస్తూ వస్తున్నాడు. ఇకపోతే కమల్ విక్రమ్సినిమా కంటే ముందే శంకర్ దర్శకత్వంలో "ఇండియన్ 2" అనే మూవీ ని మొదలు పెట్టాడు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సినిమా ఆగిపోయింది.ఇక విక్రమ్ సూపర్ హిట్ విజయం సాధించడంతో కమల్ క్రేజ్ ఒక్క సారిగా పెరగడంతో మళ్లీ తిరిగి "ఇండియన్ 2" ను ప్రారంభించారు. అందులో భాగంగా ఇప్పటికే "ఇండియన్ 2" సినిమాకు సంబంధించిన షూటింగ్ మరియు ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. కొన్ని రోజుల క్రితమే ఈ మూవీ ని ఈ సంవత్సరం జూన్ నెలలో విడుదల చేయనున్నట్లు ఈ మూవీ యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఇకపోతే కమల్ ప్రస్తుతం ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న "కల్కి 2898 ఏడి" సినిమాలో ప్రతి నాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఇకపోతే ఈ సినిమాను కూడా ఈ సంవత్సరం జూన్ నెలలోనే విడుదల చేసే ఆలోచన లో ఈ మూవీ బృందం ఉన్నట్లు అందుకు సంబంధించిన అధికారిక ప్రకటనలు మరో కొన్ని రోజుల్లో విడుదల చేయబోతున్నట్లు ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది . ఒక వేళ ఈ వార్త కనుక నిజం అయినట్లు అయితే కమల్ నటించిన రెండు క్రేజీ మూవీ లు ఒకే నెలలో విడుదల అవుతాయి. ఈ వార్త కనుక నిజం అయితే ఇది కమల్ అభిమానులకు అదిరిపోయే న్యూస్ అమే చెప్పవచ్చు.

## మంచి కంటెంట్ ఉన్న సినిమా



**జై భీమ్ న్యూస్ ,సినిమా:**
మంచి కంటెంట్ ఉన్న సినిమాఅజయ్ ఘోష్, చాందినీ చౌదరిలు ప్రముఖ పాత్రలు పోషించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఈ సినిమాను ఫ్లై హై సినిమాస్ బ్యానర్ మీద హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మించారు. శివ పాలడుగు ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించారు. ఈ చిత్ర టీజర్‌ను శనివారం రిలీజ్ చేశారు. ఈ ఈవెంట్‌లో అజరు భూపతి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్రయూనిట్‌ను అభినందించారు. భాను చందర్ మాట్లాడుతూ,'ఇదొక కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా. ఇందులో నేను హీరోయిన్ ఫాదర్‌గా నటించాను. ప్రస్తుతం పిల్లలకు, తల్లిదండ్రులకు బాగా గ్యాప్ ఉంది. ఈ మూవీలో అది చక్క గా చూపించారు' అని తెలిపారు. 'ఇందులో ఒక జీవితం కనిపిస్తుంది. మన జీవితాల్లో మనం ఏమేం కోల్పోయి ఏ స్థితిలో ఉన్నామో చెబుతుంది. ఇందులో నేను హీరో కాదు. కథే హీరో. మా దర్శకుడు శివ చాలా మంచి కథను రాసు కున్నాడు. ఇది చాలా మంచి చిత్రం అవుతుంది' అని అజరు ఘోష్ అన్నారు. చాందినీ చౌదరి మాట్లాడుతూ, 'ఈ సినిమా మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్‌కి ఎక్కువగా కనెక్ట్ అవుతుంది. ఇందులో భిన్న మనస్తత్వాలున్న రెండు పాత్రల ప్రయాణం అందరినీ ఆకట్టుకుంటుంది. విజువల్స్, మ్యూజిక్ బాగుంటా యి' అని చెప్పారు. 'బడ్జెట్ పెరిగినా ఓ మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే పూర్తి చేశాం. ఈ సినిమా ప్రేక్షకులందరికీ కనెక్ట్ అవుతుంది' అని నిర్మాత హర్ష గారపాటి తెలిపారు. దర్శకుడు శివ పాలడుగు మాట్లా డుతూ,'నన్ను నమ్మి ఈ కథను ఒప్పుకున్న అజరు ఘోష్‌కి, సినిమాను నిర్మించిన నిర్మాతలకు థ్యాంక్స్' అని అన్నారు.

## కాంద్రకోట మిస్టరీతో నింద

**జై భీమ్ న్యూస్ ,సినిమా :**
కాంద్రకోట మిస్టరీతో నిందఓ సరికొత్త కాన్సెప్ట్‌తో వరుణ్ సందేశ్ హీరోగా రాబోతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా 'నింద' అనే చిత్రాన్ని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ మూవీకి సంబంధించిన అప్డేట్‌ను టీం విడుదల చేసింది. కాంద్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌ను గమనిస్తుంటే ఎన్నో హింట్స్ ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. ఊరి వాతావరణం, చీకటి, గుడిసె, కత్తి పట్టుకున్న ఓ వ్యక్తి.. కత్తి పట్టుకుని దుర్మార్గులను అంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నటువంటి న్యాయదేవత విగ్రహం కూడా కనిపిస్తోంది.ఇలా పోస్టర్‌తోనే ఎంతో ఆసక్తికిని రేకెత్తించారు. ఇక ఈ మూవీని ఆల్రెడీ ఇండిస్ట్రీలోని ప్రముఖులకు చూపించారు. వారంతా కూడా సినిమాను మెచ్చుకున్నారు

# పెళ్లి వార్తలపై స్పందించిన మీనా..!



**జై భీమ్ న్యూస్ ,సినిమా:**
టాలీవుడ్ , కోలీవుడ్ ఇండస్ట్రీ లలో కొన్ని సంవత్సరాల పాటు టాప్ హీరోయిన్ గా కెరియర్ ను కొనసాగించిన మీనా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో సీనియర్ స్టార్ హీరోలుగా కెరియర్ ను కొనసాగిస్తున్న మెగాస్టార్ చిరంజీవి, నందమూరి నట సింహం బాలకృష్ణ, టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున, విక్టరీ వెంకటేష్ లాంటి హీరోలతో ఎన్నో సినిమాలలో నటించి ఎన్నో విజయాలను అందుకొని తెలుగు లో కొన్ని సంవత్సరాల పాటు తిరుగులేని హీరోయిన్ గా కెరియర్ ను కొనసాగించింది.అలాగే తమిళ్ లో కూడా ఈమె స్టార్ హీరోల సరసన నటించి అద్భుతమైన కెరియర్ ను కోలీవుడ్ ఇండస్ట్రీ లో కూడా కొనసాగించింది. ఇకపోతే ప్రస్తుతం ఈమె ఎన్నో సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా కెరియర్ ను ముందుకు సాగిస్తుంది. ఇది ఇలా ఉంటే కొంత కాలం క్రితం మీనావిద్యాసాగర్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలిసిందే. వీరి సంసార జీవితం ఎన్నో సంవత్సరాల పాటు ఎంతో సంతోషంగా ముందుకు సాగింది. కానీ అనుకోకుండా కొంత కాలం క్రితమే విద్యాసాగర్ మరణించారు. ఇక విద్యాసా గర్ మరణించిన తర్వాత మీనా రెండో పెళ్లి చేసుకోబోతుంది అని ఇప్పటికే అనేక సార్లు వార్తలు వైరల్ అయ్యాయి. ఇక ఎట్టకేలకు ఈ వార్తలపై మీనా చాలా గట్టిగా స్పందిం చింది. తన భర్త మృతి విషాదం నుంచి ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాను. అంత లోనే తనను రెండో పెళ్లి వార్తలు మరింత బాధించాయని మీనా ఆవేదన వ్యక్తం చేశారు. రెండో పెళ్లి వార్తలు మాత్రమే కాకుండా నటుడు ధనుష్ తో తనకు సంబ ంధం అంటగట్టడం మరింత దురదృష్ట కరమని ఈమె పేర్కొన్నారు. జీవితంలో అవర్కి ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేమని … తన భర్త చనిపోతారని తాను ఏమాత్రం ఊహించలేదని మీనా చెప్పారు. జీవితం గురించి ప్రస్తుతానికైతే ఏమీ ఊహించు కోవడం లేదని ఈమె పేర్కొంది.

# 'గిల్లి' రీ రిలీజ్ పై స్పందించిన త్రిష..!



**జై భీమ్ న్యూస్ ,సినిమా:**
మోస్ట్ బ్యూటిఫుల్ నటీమని త్రిష తెలుగు తో పాటు తమిళ శని పరిశ్రమలో కూడా ఎన్నో సంవత్సరాలు టాప్ హీరోయిన్ లలో ఒకరిగా కెరియర్ ను కొనసాగించిన విషయం మన అందరికీ తెలిసిందే.ఇకపోతే తమిళ సినీ పరిశ్రమలో త్రిష కు అనేక బ్లాక్ బస్టర్ విజయాలు ఉన్నాయి. అందులో గిల్లి మూవీ ఒకటి. ఈ సినిమాలో విజయ్ హీరోగా నటించగా … ధరణి ఈ సినిమాకు దర్శకత్వం వ హించాడు. ఇకపోతే ఈ మూవీ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా భూమిక చావ్లాహీరోయిన్‌గా గుణశేఖర్ దర్శకత్వం లో రూపొంది తెలుగులో భారీ బ్లాక్ బస్టర్ విజయం సాధించిన ఒక్కడు మూవీ కి అధికారిక రీమేక్‌గా రూపొందింది. ఇలా ఒక్కడు మూవీకి అధికారిక రూపొ ందిన గిల్లి సినిమా ఆ సమయంలో తమిళ బాక్స్ ఆఫీస్ దగ్గర అద్భుతమైన విజయం అందుకుంది. ఈ మూవీ తో త్రిష కి కూడా కోలీవుడ్ ఇండస్ట్రీ లో సూపర్ క్రేజీ లభించి ంది. ఇకపోతే ఆ టైమ్ లో అద్భుతమైన విజయాన్ని అందుకొని భారీ కలెక్షన్ లను వసూలు చేసిన ఈ సినిమాని తాజాగా ఏప్రిల్ 20 వ తేదీన రీ రిలీజ్ చేశారు. ఇకపోతే ఈ మూవీ రీ రిలీజ్ లో భాగంగా అద్భుతమైన కలెక్షన్ లను వసూలు చేస్తూ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ సినిమా తాజాగా రీ రిలీస్ కావడంతో త్రిష తాజాగా తన సోషల్ మీడియా వేదికగా స్పందించండి … మళ్ళీ అప్పటి రోజులు గుర్తుకు వచ్చాయి. నిజానికి ఫస్ట్ డే ఫస్ట్ షో ఎక్స్ పీరియన్స్ గుర్తుకు వచ్చింది అంటూ త్రిష పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోష ల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇకపో తే ప్రస్తుతం త్రిష , మెగాస్టార్చి రంజీవి హీరోగా మల్లాడి వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న విశ్వంభర అనే తెలుగు సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ పై తెలుగు సినీ ప్రేమికులు మంచి అంచనాలు పెట్టుకున్నారు.

# నాగ చైతన్య మూవీ నుండి తప్పుకున్న మహానటి!

**జై భీమ్ న్యూస్ ,సినిమా :**
టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో మహానటి గా గుర్తింపు పొందిన నటి కీర్తి సురేష్. ఒకప్పుడు హెూమ్లీ గా సినిమాలు మాత్రమే చేసే కీర్తి ప్రస్తుతం బోల్డ్ సీన్స్ కు కూడా ఒకే చెప్పడం ఆశ్చర్యం వేస్తుందని ఆమె అభిమానులు అంటున్నారు.అలాంటి అందాల ముద్దుగుమ్మ మహానటి గా పాపులారిటి సంపాదించుకున్న కీర్తి సురేష్ ఆ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి తప్పకుందా..? అంటే అవునన్నా సమాధానమే వినిపి స్తుంది. టాలీవుడ్ఇండస్ట్రీ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్కీర్తి సురేష్ ప్రెసెంట్ టాలీవుడ్ –కోలీవుడ్ – బాలీవుడ్ సినిమా లతో బిజీ గా ముందుకు వెళుతుంది . మరి ముఖ్యంగా తెలుగు లో భోళా శంకర్సినిమా ఫ్లాప్ అయిన తర్వాత అమ్మడి కెరియర్ మొత్తం కొలప్స్ అయిపోతుందని ఎంత అనుకు న్నారు .కానీ కీర్తి సురేష్ ఎవరు ఊహించిన విధంగా బాలీవుడ్ సినిమాల కు ఓకే చేసింది. అక్కడ బోల్డ్ పాత్ర లో కనిపించడానికి కూడా సిద్ధంగా ఉంది అంటూ ప్రచారం జరిగింది. తాజాగా టాలీవుడ్ లో ఆమె నాగ చైతన్య సరసన తండేల్ అనే సినిమా లో నటించడానికి ఓకే చెప్పింది అంటూ ప్రచారం జరిగింది. అయితే సడన్గా ఏమైందో ఏమో కానీ ఈ ప్రాజెక్టు నుంచి కీర్తి సురేష్ తప్పుకుంటు న్నట్లు ఓ న్యూస్ వైరల్ గా మారింది .ఆమెకున్న బిజీ షెడ్యూల్స్ కారణం గా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పకుం దా..? లేక హీరోయిన్ సాయి పల్లవి కావడంతో తన క్యారెక్టర్‌కి పెద్దగా డిమాండ్ ఉండదు అని ఆలోచించే సినిమా నుంచి బయటకు వచ్చేసిందా..? తెలియాల్సి ఉంది. మొత్తానికి కీర్తి సురేష్ తీసుకున్న ఒక్క నిర్ణయం ఇప్పుడు ఆమె పేరు ఇండస్ట్రీ లో మారు మ్రోగియేలా చేస్తుంది. చూద్దాం మరి ఇది ఎంతవరకు వెళ్తుందో..? ఆమెకు ఎలాంటి పేరు తెచ్చిపెడుతుందో..?



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

## పంజాబ్‌పై గుజరాత్ గెలుపు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మరో మ్యాచ్‌లో గుజరాత్ జట్టు సునాయాసంగా గెలిచింది. తొలుత పంజాబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 142పరుగులకే ఆలౌట్ కాగా.. ఆ లక్ష్యాన్ని గుజరాత్ జట్టు 19.1ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ సీజన్‌లో తొలిసారి బౌలర్ల హవా కొనసాగింది. ముల్లన్‌పూర్‌లో జరిగిన ఈ మ్యాచ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కెప్టెన్ శామ్ కరన్(20), ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్(35), హర్ ప్రీత్ బ్రార్(29) మాత్రమే రాణించగా.. రిలీ రూసో(9), జితేశ్ శర్మ(13), లివింగ్‌స్టోన్(6), శశాంక్ సింగ్(8), అశుతోష్ శర్మ (3) నిరాశపరిచారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో సాయి కిశోర్‌కు నాలుగు, మోహిత్ శర్మ, నూర్ అహ్మద్‌కు రెండేసి, రషీద్ ఖాన్‌కు ఒక వికెట్ దక్కాయి. ఛేదనలో గుజరాత్ ఓపెనర్ సాహా(13) నిరాశపరిచినా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(35), సాయి సుదర్శన్(31) రాణించారు. ఆ తర్వాత బ్యాటర్లు నిరాశపరిచారు. చివర్లో తెవాటియా(36నాటౌట్) లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో మ్యాచ్‌ను ముగించాడు. దీంతో గుజరాత్ జట్టు 19.1 ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 146పరుగులు చేసి గెలిచింది. పంజాబ్ బౌలర్లు హర్షల్ పటేల్‌కు మూడు, లివింగ్‌స్టోన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

## పారిస్ ఒలింపిక్స్‌కు..




**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఆసియా ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నిలో భాగంగా ఫైనల్ చేరడం ద్వారా వినేశ్ పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు కోటాను ఖాయం చేసింది. 50 కేజీల కేటగిరీలో ఆమె అర్హత సాధించింది. శనివారం జరిగిన బౌట్‌లలో వినేశ్ వరుసగా మిరాన్ చియాన్ (కొరియా), స్మానంగ్ దిట్ (కంబోడియా)లను ఓడించి సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. సెమీస్‌లో కజకిస్తాన్‌కు చెందిన లౌరా గనికిచ్‌ను ఓడించడంతో ఫైనల్ చేరడంతో పాటు పారిస్ ఒలింపిక్స్ బెర్త్ ఖాయమైంది. వినేశ్‌తో పాటు మరో ఇద్దరు భారత రెజ్లర్లు కూడా బెర్త్‌లు సంపాదించారు. 2021 వరల్డ్ చాంపియన్‌షిప్ రజత పతక విజేత అన్షు మలిక్ (57 కేజీలు), అండర్-23 వరల్డ్ చాంపియన్ రితిక (76 కేజీలు) కూడా ఫైనల్ చేరడంతో ద్వారా పారిస్‌కు టికెట్ సాధించారు. దీంతో రెజ్లింగ్ మహిళల విభాగంలో నాలుగు కోటాలు ఖరారయ్యాయి. గత ఏడాదే భారత్‌నుంచి అంతిమ్ పంఘాల్ (57 కేజీలు) ఒక కోటాను సాధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో కూడా భారత్‌నుంచి నలుగురు బరిలోకి దిగారు. మరో వైపు పురుషుల విభాగంలో భారత్‌నుంచి ఇంకా ఒక్క ఒలింపిక్స్ కోటా కూడా ఖాయం కాలేదు.

## మను బకర్ ప్రపంచరికార్డు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
మహిళా స్టార్ షూటర్ మను బకర్ ప్రపంచ రికార్డును నమోదు చేసింది. డా.కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరుగుతున్న పారిస్ ఒలింపిక్స్ సెలెక్షన్ ట్రయల్స్‌లో మనుబకర్ 25మీ. పిస్టల్ విభాగంలో ఈ రికార్డును నెలకొల్పింది. శనివారం జరిగిన మహిళల 25మీ. స్పోర్ట్స్ పిస్టల్ ఫైనల్లో 50 షాట్స్‌కు గాను 47 షాట్స్ గురితప్పకుండా కొట్టింది. దీంతో 22ఏళ్ల మను 582పాయింట్లతో 0.60పాయింట్ సాధించి ఫైనల్‌కు చేరింది. ఇక క్వాలిఫికేషన్ టాపర్‌గా ఈషా సింగ్(585పాయింట్లు) నిలువగా.. రిథమ్ సంఘ్వాన్, అభిద్యా పాటిల్, సిమ్రన్‌ప్రీత్ కౌర్ బ్రార్ ఫైనల్‌కు చేరిన వారిలో ఉన్నారు. 20ఏళ్ల రిథమ్ 595పాయింట్లు అప్పట్లోనే బాకు వేదికగా జరిగిన ప్రపంచ షూటింగ్ పోటీల్లో రికార్డు నెలకొల్పగా.. ఈ పోటీల్లో ఆమె 574పాయింట్లతో ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది.

# ఈ సీజన్లో ప్రత్యర్థులను వణికిస్తున్న సన్రైజర్స్..?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
గత రెండు , మూడు సీజన్‌లుగా హైదరాబాద్ సన్రైజర్స్ జట్టు (ఐపీఎల్)లో భారీ స్కోరులను నమోదు చేయడంలో చాలా వెనుకబడిపోయింది. కానీ ఈ సీజన్ లో మాత్రం ఊహకందని స్కోర్‌లను ప్రత్యర్థుల ముందు ఉంచుతుంది.ఇకపోతే ఇప్పటికే ఈ సీజన్‌లో సన్రైజర్స్ జట్టు చాలా భారీ స్కోర్ లను తమ ఆపోజిట్ టీంల ముందు ఉంచింది. ఒక వేళ హైదరాబాద్ జట్టు గనుక మొదట బ్యాటింగ్ చేసినట్లు అయితే ప్రత్యర్థి టీం లు ఎలాగో ఈ జట్టు భారీ కోరను కొడుతుంది అనే స్థితికి వెళ్లే విధంగా విరు ప్రతి మ్యాచ్‌లోను అద్భుతమైన స్కోర్ నమోదు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే ఈ సంవత్సరం సీజన్ ప్రారంభం అయ్యాక ఇంత వరకు (ఐపీఎల్) చరిత్రలో ఎవ్వరు కొట్టని స్కోరును సన్రైజర్స్ జట్టు కొట్టింది. ఇప్పట్లో ఈ జట్టు కొట్టిన స్కోర్ ను ఎవరు బీట్ చేయలేరు అనుకున్నారు. అంతలోనే సన్రైజర్స్ జట్టు తమ రికార్డును తామే బ్రేక్ చేసుకున్నారు. ఇక ఆ తర్వాత మళ్లీ ఈ స్కోరు దరిదాపుల్లోకి సన్రైజర్స్ జట్టు ఇప్పట్లో రాదు అని చాలా మంది అనుకున్నారు. ఇకపోతే నిన్న హైదరాబాద్ ,ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 20 ఓవర్లు పూర్తి అయ్యేసరికి ఏడు వికెట్ల నష్టానికి 266 పరుగులు చేసింది. ఇక ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ



క్యాపిటల్స్ జట్టు 19.1 ఓవర్‌లు పూర్తి అయ్యే సరికి 10 వికెట్లు నష్టపో యి 199 పరుగులు చేసింది. దీనితో హైదరాబాద్ జట్టు ఘన విజయాన్ని అందుకుంది.

# కోహ్లీ గిఫ్ట్‌ను విరగొట్టేసిన ఆటగాడు..!



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఇండియన్ క్రికెట్ టీం లో అత్యంత క్రేజ్ కలిగిన ఆటగాలలో విరాట్ కోహ్లీ ఒకరు. ఈయన ఇప్పటి వరకు తన అద్భుతమైన ఆట తీరుతో తన జట్టుకు ఎన్నో విజయాలను అందించాడు.అలాగే ఎన్నో ట్రోఫీలను కూడా అందించాడు. ఇంతటి సామర్థ్యం కలిగిన ఈ ఆటగాడు చాలా సంవత్సరాల పాటు ఇండియన్క్రికెట్ టీంకు కెప్టెన్ గా కూడా వ్యవహరించాడు. ఇకపోతే తన సారథ్యంలో ఇండియన్క్రికెట్ టీం అద్భుతమైన ఎన్నో ఇన్నింగ్స్ లను ఆడి , ఎన్నో విజయాలను సాధించింది. ఇకపోతే ప్రస్తుతం విరాట్ కోహ్లీఇండియన్ ప్రీమియర్ లీగ్ "ఐ పీ ఎల్ 2024" లో ఆడుతూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈయన ప్రస్తుతం "ఐ పి ఎల్" లో బెంగళూరు రాయల్ చాలెంజర్స్ టీం తరపున ఆడుతున్నాడు. ఈ టీం ప్రస్తుతం చాలా ఘోరమైన ప్రదర్శనను కనబరుస్తున్నప్పటికీ ఈయన మాత్రం తన అద్భుతమైన ఇన్నింగ్స్ తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాడు. ఇకపోతే కొన్ని రోజుల క్రితమే బెంగళూరు జట్టు కోల్కతా తో తలపడింది. ఇందులో బెంగళూరు ఓడిపోయింది. కోల్కతా గెలిచింది. కోల్కతా గెలిచిన అనంతరం కోహ్లీ తన బ్యాట్ ను రింకూ కి గిఫ్టుగా ఇచ్చారు. అయితే రింకు ఓ స్పిన్నర్ బౌలింగ్‌లో ఆడుతున్న సమయంలో ఆ బ్యాట్ విరిగిపోయిందట. తాజాగా ఈ విషయాన్ని కోహ్లీ కి రింకు చెప్పాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన ఈ సరదా సంభాషణను కోల్కతా నైట్ రైడర్స్ జట్టు తన సోషల్ మీడియా హ్యాండ్ లో పోస్ట్ చేసింది.

# గెలుపుముంగిట బెంగళూరు బోల్తా






**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు( ఆర్సిబి)జట్టు కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. 223పరుగుల భారీ ఛేదనలో భాగంగా బెంగళూరు చివరి ఓవర్లో 21పరుగులు చేయాల్సి రాగా.. తొలి నాలుగు బంతుల్లో కరణ్ శర్మ మూడు సిక్సర్లు కొట్టి విజయతీరాలకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత రెండు బంతుల్లో మూడు పరుగులు చేస్తే బెంగళూరుదే విజయం అనుకున్న దశలో.. వరుసగా రెండు వికెట్లు కోల్పోయి అనూహ్యంగా ఓటమిపాలైంది. దీంతో బెంగళూరు ఒక్క పరుగు తేడాతో ఓటమిని చవిచూసింది. దీంతో జాక్స్, రజత్ పాటి దార్ చెరో అర్ధ సెంచరీతో చెలరేగి నప్పటికీ లాభం లేకుండా పోయింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆండీ రస్సెల్‌కు లభించింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ దిగిన కోల్‌కతా బ్యాటర్లు అదిరే ఆరంభం ఇచ్చారు. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ చెలరేగి ఆడాడు. వరుసగా ఫోర్లు, సిక్సర్లతో చెలరేగాడు. కేవలం 14బంతుల్లోనే 48 పరుగులు చేశాడు. ఈ క్రమంలో 4.2 ఓవర్ వద్ద సిరాజ్ వేసిన బంతికి భారీ షాట్‌కు యత్నించి ఔటయ్యాడు. మరో ఓపెనర్ సునీల్ నరైన్ 10 పరుగులకే ఔటయ్యాడు. సాల్ట్, నరైన్ తర్వాత క్రీజులోకి వచ్చిన రఘువంశీ(3), వెంకటేశ్ అయ్యర్(16) ప్రభావం చూపించలేకపో యారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, రింకూ సింగ్ దూకుడుగా ఆడారు. 13.1 ఓవర్‌లో రింకూ సింగ్(24) ఔటయ్యాక శ్రేయస్ అర్ధ సెంచరీ చేసి వెంటనే ఔటయ్యాడు. చివర లో ఆండ్రీ రస్సెల్(27), రమణ్‌దీప్ సింగ్ (24) రాణించడంతో కోల్‌కతా నిర్ణీత 20ఓవర్లు ముగిసేసరికి 6 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. భారీ ఛేధనకు దిగిన బెంగళూరు జట్టు ఆరంభంలోనే తడబాటుకు గురైంది. పవర్ ప్లే పూర్తయ్యేలోపే విరాట్ కోహ్లీ(18), డుప్లెసిస్(7) వికెట్లు కోల్పోయింది. మూడో ఓవర్‌లో మొదటి బంతికే విరాట్ కోహ్లీ ఔటయ్యాడు. హర్షిత్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. నాలుగో ఓవర్‌లో తొలి బంతికే డుప్లెసిస్ కూడా ఔటయ్యాడు. కోహ్లీ, డుప్లెసిస్ ఔటయిన తర్వాత క్రీజులోకి వచ్చిన జాక్స్(55), రజత్ పటీధర్ (52) అర్ధసెంచరీలతో బెంగళూరును లక్ష్యం దిశగా పయనింపజేశారు. అయితే 12వ ఓవర్ నుంచి బెంగళూరుకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి.

# కోహ్లీ ఆగ్రహానికి కారణమదే: డుప్లెసిస్



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఐపీఎల్ 17వ సీజన్‌లో బెంగళూరు ప్లేఆఫ్స్ అవకాశాలు దాదాపు మూసుకుపోయాయి. కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో ఒక్క పరుగు తేడాతో ఆ జట్టు ఓడిపోయింది.ఆడిన 8 మ్యాచుల్లో కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించగలిగింది. కోల్‌కతాతో మ్యాచ్‌లో ఓటమి, విరాట్ కోహ్లీ ఔట్, ప్రస్తుత సీజన్‌లో తమ ప్లేఆఫ్స్ అవకాశాలపై బెంగళూరు కెప్టెన్ డుప్లెసిస్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన ఔట్‌పై విరాట్ కూడా అసహనం వ్యక్తం చేస్తూ అంపైర్లతో చర్చించిన సంగతి తెలిసిందే. "చివరి వరకూ పోరాడి కేవలం ఒక్క పరుగుతో ఓటమిపాలు కావడం నిరుత్సాహానికి గురి చేసింది. అయితే, మా జట్టు ఆటతీరుపై గర్వంగా ఉన్నా. ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోని బౌలింగ్ విభాగం రాణించింది. భారీ లక్ష్య ఛేదనలో శుభారంభమే దక్కినా.. స్వల్ప వ్యవధిలో వికెట్లను చేజార్చుకున్నాం. విరాట్ కోహ్లీ ఔట్ విషయంలో నిబంధనలు అలా ఉన్నప్పుడు మనమేం చేయలేం. కానీ, బంతి నడుంపైకి వస్తున్నట్లు అనిపించింది. అయితే, థర్డ్ అంపైర్ క్రీజ్‌ను బేస్ చేసుకుని నిర్ణయం తీసుకున్నట్లు ఉంది. ఒక జట్టుకు ఇది కరెక్ట్ అనిపించినా.. అవతలి వారికి సరైంది కాదనే అభిప్రాయం ఉండటం సహజమే. రజత్ పటీదార్ - విల్ జాక్స్ మంచి భాగస్వామ్యంతో మ్యాచ్‌లో మేం ముందుండేలా చూశారు. నరైన్ ఓవర్ మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో బ్యాటర్లకు ఎక్కువ సమయం దొరకడం లేదు. క్రీజ్‌లో కుదురుకుని ఆడటం కాకుండా.. వచ్చీ రావడంతోనే దూకుడుగా ఆడాల్సిన పరిస్థితి. కానీ, సునీల్ నరైన్ వంటి బౌలర్‌ను అడ్డుకోవాలంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా కష్టమే. పవర్ ప్లేలో వేగంగా పరుగులు చేస్తే తర్వాత ఒత్తిడి పెద్దగా ఉండదు. ఈ ఎడిషన్‌లో మా బౌలింగ్ పెద్దగా ప్రభావం చూపలేదు. కానీ, కోల్‌కతాపై గతంతో పోలిస్తే చాలా మెరుగయ్యాం. ఇంకా భారీ స్కోరు దిశగా వెళ్తున్న ఆ జట్టును కట్టడి చేయగలిగాం. బెంగళూరుకు ఉన్న పెద్ద సానుకూలాంశం అభిమానుల మద్దతు. వారిని సంతోషపెట్టడానికి చివరి వరకూ ప్రయత్నిస్తాం" అని డుప్లెసిస్ తెలిపాడు.

### న్యూరో స్టిమ్యులేటర్

## ఇంప్లాంట్‌తో చెక్?



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ఇటీవల జీవన విధానంలో వచ్చే మార్పుల వలన, అధిక పని ఒత్తిడి, విశ్రాంతి లేకపోవడం, మానసిక ఇబ్బందుల కారణంగా చాలా మంది విపరీతమైన తలనొప్పితో బాధపడుతున్నారు. ఈ సమస్య కారణంగా ఏ పని సరిగ్గా చేయలేకపోతుంటారు. కొందరు దీర్ఘకాలికంగా ఈ సమస్యతో బాధపడుతున్నారు. అయితే వీరు వైద్యులను సంప్రదించి ట్రిట్‌మెంట్ తీసుకున్నప్పటికి తాత్కలిక ఉపశమనమే తప్ప సమస్య నుంచి విముక్తి లభించడం లేదని చింతిస్తున్నారు. ఈ సమస్యకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ వైద్యులు చేసిన ట్రీట్మెంట్ సక్సెస్ అయిందని సమాచారం. మైగ్రేన్‌తో బాధపడుతున్న మారిషస్‌కు చెందిన 24 ఏళ్ల మహిళ పలు దేశాల్లో తన సమస్యకు చికిత్స తీసుకున్నా పూర్తిస్థాయిలో నయం కాకపోవడంతో ఆమె హైదరాబాద్‌కు వచ్చి ఏఐజీ వైద్యులను సంప్రదించారంట. అప్పుడు ఏఐజీ వైద్యులు ఆమెకు పేస్‌మేకర్ మాదిరిగా న్యూరో స్టిమ్యులేటర్ ఇంప్లాంట్ ద్వారా మైగ్రేన్‌కు చికిత్స అందించారు. సీనియర్ కన్సల్టెంట్ క్రానిక్ పెయిన్, న్యూరోమాడ్యులేషన్ నిపుణులు డాక్టర్ సిద్ధార్థ్ చావలి, న్యూరో సర్జరీ విభాగం డైరెక్టర్ డాక్టర్ సుబోధ్ కలిసి బాధితురాలిని పరిశీలించారు. ఆ తర్వాత ఆమెకు హై సర్వైకల్ స్పైనల్ కార్డ్ స్టిమ్యులేటర్ ఇంప్లాంటేషన్ ప్రక్రియతో చికిత్స చేయాలని నిర్ణయించుకున్నారంట. అయితే శరీరంలో ఎక్కడ నొప్పి కలిగిన ఆ సంకేతాలు మెదడుకు అందుతాయని.. న్యూరో స్టిమ్యులేటర్ ద్వారా నొప్పికి సంబంధించిన సంకేతాలు మెదడుకు చేరుకోక ముందే అడ్డుకుని ఉపశమనం కలిగించే అవకాశం ఉందని గమనించారు. ఈ చికిత్సా పద్ధతినే మారిషస్ మహిళకు చేశారు. న్యూరో స్టిమ్యులేటర్ ఇంప్లాంట్ ద్వారా చికిత్స సక్సెస్ అవటమనేది ఆసియాలోనే తొలిసారి అని ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి తెలిపారు. ఈ న్యూరో స్టిమ్యులేటర్ ఇంప్లాంట్ కోసం 11 నుంచి 12 లక్షల వరకు ఖర్చువుతుందని వైద్యులు చెబుతున్నారు.

## సరైన నిద్రలేదంటే డయాబెటిస్ ప్రమాదం



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

తక్కువ నిద్ర లేదా నిద్రలేమి వివిధ అనారోగ్యాలకు కారణం అవుతుందన్న విషయం తెలిసిందే. అయితే కనీసం ఆరు గంటలకంటే తక్కువగా నిద్రపోయే వారిలో టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. స్టడీలో భాగంగా పరిశోధకులు సుమారు 2,50,000 మందికి సంబంధించిన హెల్త్ డేటాను యూకే బయో బ్యాంక్ నుంచి సేకరించి విశ్లేషించారు. కొందరిని స్వయంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు ఆరుగంటకంటే తక్కువగా నిద్రపోయే వారిలో టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 16 శాతం ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. నిద్ర, మధుమేహం మధ్య ఎలాంటి సంబంధం ఉంది? ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతుందనే విషయాన్ని తెలుసుకోవడానికి రీసెర్చర్స్ పలువురు పార్టిసిపెంట్స్‌ను అబ్జర్వ్ చేశారు. 24 గంటల్లో ఎంత సేపు నిద్రపోతున్నారని అడిగారు. యావరేజ్‌గా ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోవడం అనేది సాధారణ ఆరోగ్య లక్షణం అయినప్పటికీ, ఈ సందర్భంగా పరిశోధకులు మైల్డ్ స్లీప్ (ఆరు గంటలు), మోడరేట్ స్లీప్ (ఐదు గంటలు), అలాగే ఎక్స్‌ట్రీమ్ స్లీప్ (మూడు నుంచి నాలుగు గంటలు) ఇలా.. మూడు కేటగిరీలుగా విభజించి అబ్జర్వేషన్ కొనసాగించారు. అయితే హెల్తీ ఈటింగ్ హాబిట్స్ వల్ల డయాబెటిస్ వచ్చే రిస్క్ తక్కువగా ఉంటుందని అధ్యయనం కనుగొన్నప్పటికీ, ఈ అలవాటు ఉన్నవారిలో కూడా రోజుకు ఐదు గంటలకంటే తక్కువ నిద్రపోపయే వ్యక్తుల్లో , ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోయే వారితో పోల్చితే టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరిగినట్లు గమనించారు. ఐదు గంటలపాటు నిద్రపోవడంవల్ల మధుమేహం వచ్చే రిస్క్ 16 శాతం పెరుగుతుందని, అలాగే రోజుకు మూడు నుంచి నాలుగు గంటలు మాత్రమే నిద్రపోయేవారిలో డయాబటిస్ వచ్చే ప్రమాదం 41 శాతం పెరుగుతుందని పరిశోధకులు కనుగొన్నారు. అందుకే ప్రతి వ్యక్తికి 7 నుంచి 8 గంటల నిద్ర తప్పక అవసరమని సూచిస్తున్నారు. అందుకే తక్కువ నిద్రపోయే వారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

## కిడ్నీలను పనితీరుపై ఉప్పు, చక్కెర ప్రభావం చూపుతాయా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

సాధారణ ఆరోగ్యానికి అద్భుతమైన మూత్రపిండాల పనితీరును నిర్వహించడం చాలా ముఖ్యం ఎందుకంటే ఈ అసాధారణ అవయవాలు వ్యర్థాలను ఫిల్టర్ చేస్తాయి, మన శరీరంలో ద్రవ సమతుల్యతను నియంత్రిస్తాయి. ఆహార ఎంపికలు మూత్రపిండాల ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూపుతాయి, అనేక ఆహారాలలో కనిపించే రెండు ప్రాథమిక పదార్థాలు చక్కెర, ఉప్పు తరచుగా పరిశీలించబడతాయి. అధిక చక్కెర వినియోగం ఊబకాయం, మధుమేహం మరియు హృదయ సంబంధ వ్యాధులతో సహా వివిధ ఆరోగ్య సమస్యలతో ముడి పడి ఉంది. అయితే, మూత్రపిండాల ఆరోగ్యం విషయానికి వస్తే, చక్కెర యొక్క ప్రత్యక్ష ప్రభావం తక్కువగా ఉంటుంది. చక్కెర నేరుగా మూత్రపిండాలకు హాని కలిగించదు, కానీ మధుమేహం వంటి పరిస్థితులు, అధిక చక్కెర ఆహారం నుండి ఉత్పన్నమవుతాయి, కాలక్రమేణా మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఎక్కువ ఉప్పు, చక్కెర మాంసం తీసుకోవడం వల్ల మూత్ర పిండాలపై అదనపు ఒత్తిడి ఉంటుంది, ఇది అధిక రక్తపోటు మరియు మధుమేహం వంటి పరిస్థితులకు దారితీస్తుంది, ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. మరోవైపు, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు తృణధాన్యాలు వంటి మొక్కల ఆధారిత ఆహారాన్ని తినడం వల్ల చాలా పోషకాలు అందుతాయి మూత్రపిండాలపై అదనపు భారాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ రకమైన ఆహారం రక్తపోటును తగ్గిస్తుంది, చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది మరియు మీ మూత్రపిండాలు ఒత్తిడి లేకుండా పని చేస్తుంది. మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడానికి సోడియం, చక్కెర మరియు ప్రోటీన్‌లను ట్రాక్ చేయడం ముఖ్యం. అలాగే పొటాషియం ఫాస్పరస్ స్థాయిల సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం, ముఖ్యంగా కిడ్నీ వ్యాధితో బాధపడే వారికి. ప్రాసెస్ చేసిన వాటికి బదులుగా సహజమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మీరు తినే దానిలో ఎక్కువ ఉప్పు లేదా చక్కెర దాగి ఉందో లేదో తెలుసుకోవడానికి ఎల్లప్పుడూ ఆహార ఉత్పత్తుల పై పోషక లేబుల్‌ని తనిఖీ చేయండి. అలాగే, తగినంత నీరు తీసుకో వడం అలవాటు చేసుకోండి. ఇది మన శరీరంలోని




టాక్సిన్స్‌ను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మన కిడ్నీలు బాగా పనిచేసేలా చేస్తుంది. మనం ఏమి తింటున్నామో అది మన కిడ్నీలను ఎలా ప్రభావితం చేస్తుందో శ్రద్ధ వహిం చడం చాలా ముఖ్యం. మనం ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకుంటే, మన కిడ్నీలను సురక్షితంగా ఉంచుకోవచ్చు కిడ్నీ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలను తగ్గిస్తాయి. దీని గురించి అందరికీ తెలుసునని నిర్ధారించుకోవాలి, కాబట్టి మనందరం మన కిడ్నీకి మరింత మేలు చేసే విధంగా తినడంపై దృష్టి పెట్టాలి.

## తమలపాకు తింటే ఎన్ని లాభాలో..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ఛాతీలో కఫం, ఊపిరితిత్తుల సమస్యలు, ఆస్తమా బాధితులకు తమలపాకు అద్భుతమైన నివారణ. ఇందుకోసం తమల ఆకుపై కొద్దిగా ఆవాల నూనె రాసి, వేడి చేసి ఛాతీపై ఉంచితే రద్దీ తగ్గుతుంది. మీరు కొన్ని ఆకులను నీటిలో ఉడకబెట్టవచ్చు, రెండు కప్పుల నీటిలో ఏలకులు, లవంగాల, దాల్చినచెక్క వేసి నీరు సగానికి తగ్గేవరకు మరిగించాలి. ఆపై ఈ ద్రావణాన్ని రోజుకు రెండు, మూడుసార్లు తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెప్పారు. తమలపాకులు నొప్పిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పాన్ ఆకుల పేస్ట్‌ను గాయాలపై రాస్తే వెంటనే పెయిన్ నుంచి ఉపశమనం లభిస్తుంది. తమలపాకుల రసం తాగడం వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. చర్మ సంబంధిత సమస్యలు ఉన్నవారికి తమలపాకులు అద్భుతాలు చేస్తాయి. ఎందుకంటే ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. భోజనం చేసిన తర్వాత తమలపాకు నమలడం వల్ల మీ జీర్ణక్రియతోపాటు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, పోషకాలు ప్రేగులను క్లీన్ చేస్తాయి. పాన్ ఆకులు నమలడం వల్ల మీ నోటి దుర్వాసన దూరమవుతుంది.

అంతేకాదు.. దంతాల్లో క్యావిటీస్, దంతక్షయాన్ని అరికట్టి నోటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. జంక్ ఫుడ్ , ఫాస్ట్ ఫుడ్ , ఆయిల్ ఫుడ్ వంటివి తీసుకోవడం వల్ల కడుపులో కలిగే ఇబ్బందిని తమలపాకు దూరం చేస్తుంది. తమలపాకు నమలడం వల్ల అజీర్ణం, మలబద్ధకం సమస్యలను దూరం చేస్తుంది. అంతేకాదు.. తమలపాకుని సాధారణంగా మౌత్ ఫ్రెషనర్‌గా పరిగణిస్తారు. తమలపాకులు నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. ఇందులోని యాంటీ మైక్రోబియల్ లక్షణాలు మీ నోటి దుర్వాసనను తొలగిస్తాయి. శ్వాస సమస్యలు ఉన్నవారు తమలపాకులతో పాటు లవంగాలను నీళ్లలో వేసి బాగా మరిగించి తాగాలి. దీని వల్ల చాలా వరకు ఉపశమనం పొందుతారు. అలాగే, గుండె జబ్బులతో బాధపడే వారికి కూడా తమలపాకు ఎంతో మేలు చేస్తుంది. తమలపాకు రసం తాగడం వల్ల గుండె జబ్బులకు మేలు చేస్తుంది. తమలపాకులు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి.

## తాటి ముంజలు.. ఇన్ని సమస్యలకు చెక్..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

వేసవికాలం వచ్చిందంటే చాలు కొన్ని కొన్ని పండ్లు మాత్రం ఈ సీజన్లోని దొరుకుతూ ఉంటాయి. అలాంటి వాటిలో తాటి ముంజలు కూడా ఒకటి.. వీటికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నది. ఇవి తినడానికి తియ్యగా చాలా సాఫ్ట్ గా ఉన్నప్పటికీ చాలామంది వీటిని తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. ఇలా తాటి ముంజలు తినడం వల్ల శరీరానికి చాలా ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎలాంటి అధిక వేడినైనా సరే శరీరాన్ని చల్లబరిచే తత్వం ఈ తాటి ముంజలలో ఎక్కువగా ఉంటుందట. తాటి ముంజలలో ఎక్కువగా విటమిన్స్, ఖనిజాలు, మినరల్స్ వంటివి పుష్కలంగా లభిస్తాయి. అందుచేతనే వీటిని తినడం వల్ల శరీరానికి హైడ్రేట్ గా ఉంటుంది. తాటి ముంజలలో ఎక్కువగా నీటి శాతమే ఉంటుంది. అందుచేతనే వీటిని తిన్నా కూడా మన శరీరం డిహైడ్రేట్ కాకుండా ఉంటుందట. తాటి ముంజలు తినడం వల్ల శరీరంలో ఉండే రోగనిరోధక శక్తి కూడా తగ్గదు..

ఎవరికైనా దగ్గు ,జలుబు ఉంటే వాటిని అమాంతం దూరం చేస్తాయి. డయాబెటిస్ రోగులు సైతం తాటి ముంజలు పైన తోలు తీయకుండా తినడం వల్ల షుగర్ లెవెల్స్ పెరగవు. తాటి ముంజలలో ఎక్కువగా క్యాలరీలు ఉండవు కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు వీటిని తినడం చాలా మంచిది.. అంతేకాకుండా ఇందులో ఉండేటువంటి యాంటీ ఆక్సిడెంట్ల వల్ల చర్మం మృదువుగా మారడమే కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అలాగే జుట్టు రాలే సమస్యతో ఇబ్బంది పడేవారు వీటిని తినడం మంచిది.

మూత్రపిండాలలోనే ఉండేటువంటి రాళ్లను కూడా లేకుండా చేస్తాయి తాటి ముంజలు.. తాటి ముంజలు తరచూ తింటూ ఉండటం వల్ల కంటి సమస్యలను దూరం చేస్తుంది అలాగే రక్తహీనత సమస్యను కూడా నివారిస్తుంది.. తాటి ముంజలు ఎక్కువగా తినడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. జీర్ణ వ్యవస్థ కూడా చాలా చక్కగా పనిచేస్తుంది.



## ఇష్టంగా ఫాస్ట్ ఫుడ్ తింటున్నారా..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ఫాస్ట్ ఫుడ్ అంటే ఇష్టపడని వారు ఉండరు. చాలా మంది ఎంతో ఇష్టంగా బయటకు వెళ్లి ఫాస్ట్ ఫుడ్ తిని వస్తారు. ఇంకొందరు ఇంట్లో వంట కూడా చేయకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నుంచి పార్సిల్ తెచ్చుకొని ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే తాజాగా చేసిన ఓ సర్వేలో షాకింగ్ విషయాలు వెల్లడి అయ్యాయి. చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్, ఇతర ఫాస్ట్ ఫూడ్ వల్ల దీర్ఘకాలికంగా మెదడు దెబ్బ తినవచ్చని, ఇది మన పైనే కాకుండా రాబోయే తరాలపై కూడా ప్రభావం చూపుతోందని వారు పేర్కొన్నారు. అయితే చికాగోకు చెందిన యూనివర్సిటీ వారు రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లోని ఫుడ్‌ను ఎలకలకు తినిపించి అధ్యయనం చేశారు. ఆహారం తిన్న ఎలుకల కాలేయంలో వాపు, జాపకశక్తి తగ్గడం, అలాగే దీర్ఘకాలంలో డిమెన్షియాకి కారణం అవ్వడం గుర్తించారు. అయితే ఇలా ఎందుకు జరుగుతుందని సెర్చ్ చేయగా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎక్కువగా వేడి చేసిన నూనెను, పదే పదే వాడుతారు, దీని వలన మెదడు దెబ్బతిన్నట్లు వారు తెలిపారు. అంతే కాకుండా ఈ ఆహారం తిన్న ఎలుక పిల్లల్లో కూడా అదే సమస్య కనిపించిందంట. దీంతో అలాంటి ఫుడ్ తినకూడదని పరిశోధకులు తెలుపుతున్నారు.